నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com





## కర్నూలు | నంద్యాల

గురువారం | 13 ఫిబ్రవరి 2025 పేజీలు 8


జెఇఇ మెయిన్స్‌లో ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించిన

# మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ.వెంకటేష్

- జెఇఇ మెయిన్స్ ఫలితాలలో పథమ స్థానంలో నవీన్

**కర్నూలు,మేజర్ న్యూస్ :** జెఇఇ మెయిన్స్ ఫలితాల్లో కర్నూలు జిల్లాకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. కల్లూరు మండల పరిధిలోని చిన్నటేకూరు వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఐఐటి, మెడికల్ అకాడమీలో చదువుకున్న విద్యార్థి ఏ.నవీన్ 97.84 శాతం మార్కులు సాధించి రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచి రికార్డు సృష్టించారు. మిగతా 2లో



విద్యార్థిని అభినందిస్తున్న టిజీ .వెంకటేష్

# మిరపలో తాలు..
# రైతన్నకు నష్టాలు

- మిరప దిగుబడిలో సగానికి సగం తాలే..
- పతనమైన ధరలతో గగ్గోలు పెడుతున్న రైతన్న

**పెద్దకడబూరు,మేజర్‌న్యూస్:** ప్రస్తుతం మిరప రైతుకు ఈ ఏడాది కష్టకాలం దాపురించింది. తుఫానుల ప్రభావంతో మిరపకాయల రంగు మారి తాలు కాయలుగా మారుతున్నాయి. ఆరవేసిన మిరప కల్లంలో ఎర్ర మిరప కాయలు, తెల్ల మిరపకాయలు సమంగా వస్తున్నాయి. ఎర్ర బంగారం పంటగా గొప్పగా చెప్పుకుంటున్న మిరప పంటలో మొదట ఎర్రనల్లి,ఇప్పుడేమో తాలు కాయలు మిరప రైతును వేదిస్తోంది. మిగతా 2లో

తాలును చూపిస్తున్న రైతు





మిరప కల్లంలో గ్రేడింగ్ చేస్తున్న కూలీలు

# పల్లె సీమలకు
# ప్రగతి కళ..!

- జిల్లాలో రూ.131.28 కోట్లతో నిర్మాణాలు
- గోకులాలు,ఫారం ఫండ్లు,సిసి రోడ్ల నిర్మాణం,ఉద్యాన తోటల పెంపకం
- రైతుల జీవన ప్రమాణాలు,ఆదాయ మార్గాల పెంపుదలకు కార్యక్రమం



ఓర్వకల్లు మండల కేంద్రంలో నిర్మించిన సిసిరోడ్డు

**కర్నూలు,మేజర్ న్యూస్ ప్రతినిథి :** పల్లె సీమల సమగ్ర అభివృద్దే లక్ష్యంగా పల్లెలకు పూర్వవైభవం తీసుకురావాలనే ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం వేగంగా అడుగులు ముందుకు వేస్తుంది. పల్లె పండుగ పేరుతో కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో నూతన కార్యక్రమాన్ని చేపట్టి గ్రామాల అభివృద్ధి కీలక ముందడుగు వేసింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు గతేడాది ఆగస్టు 23న జిల్లాలోని 484గ్రామ పంచాయతీలలో గ్రామసభలు నిర్వహించి గోకులాలు, ఫారంఫండ్లు,సిసిరోడ్ల నిర్మాణాల పనులతో పాటు ఉద్యాన పండ్లతోట పెంపకాలను చేపట్టాలని నిర్ణయించారు.రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఉపాధి హామీ పథకం ద్వారా జిల్లాలో రూ.131.28కోట్ల పనులను చేపట్టడానికి జిల్లా కలెక్టర్ పి రంజిత్ భాషా పరిపాలన అనుమతులను శరవేగంగా మంజూరు చేశారు.ఈ మేరకు గ్రామాలలో సుస్థిర ఆస్తుల మిగతా 2లో



పల్లెపండుగ లోగో

రూ.53 లక్షలు మోసపోయిన

# రిటైర్డ్ కోర్టు ఉద్యోగి

**కర్నూలు క్రైం,మేజర్ న్యూస్ :** హేమలత కుమారి అనే రిటైర్డ్ కోర్టు ఉద్యోగి గత ఏడాది నవంబరు నెలలో డిజిటల్ అరెస్టుకు లోనై రూ.53లక్షలు పోగొట్టుకున్న సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.వివరాల్లోకి వెళితే.. రిటైర్డ్ కోర్టు ఉద్యోగి హేమలత కుమారి అనే మహిళ నగరంలోని 1టౌన్ పరిధిలోని కింగ్ మార్కెట్ వద్ద ఓ అపార్టుమెంటులో నివాసముంటున్నారు.గత సంవత్సరం నవంబరు నెలలో హేమలత కుమారికి ఎస్సై వేషాధారణలో ఉన్న ఓ వ్యక్తి వీడియో కాల్ ద్వార ఫోన్ చేసి మీ మీద కేసులున్నాయి. ఈడి దాడులు చేస్తామని భయపెట్టి 26-11-2024న రూ.45లక్షలు, 28-11-2024న రూ.8లక్షల50వేలు అకౌంట్ ద్వారా ట్రాన్స్‌ఫర్ చేయించుకున్నారు. అయితే మోసపోయానని తెలుసుకున్న హేమలత కుమారి బుధవారం తాను మోసపోయానని మిగతా 2లో

కిక్ బాక్సింగ్‌లో

# జిల్లాకు పతకాలు



జిల్లా కలెక్టర్ రంజిత్‌భాషాతో పతకాలు సాధించిన క్రీడాకారులు

**కర్నూలు స్పోర్ట్స్,మేజర్ న్యూస్ :** ఈ నెల 1వ తేదీ నుండి 5వ తేదీ వరకు ఢిల్లీ వేదికగా జరిగిన నాల్గవ అంతర్జాతీయ వాకో ఇండియా కిక్ బాక్సింగ్ ఫెడరేషన్ ఆద్వర్యంలో ఓపెన్ కిక్ బాక్సింగ్ పోటీలు జాదవ్ ఇండోర్ స్టేడియం ఇంద్రగాంధీ కాంప్లెక్స్ న్యూ ఢిల్లీలో జరిగాయి. ఇందులో మొత్తం 20దేశాలు పాల్గొన్నాయి. అందులో ఏపి నుంచి మొత్తం 28మంది క్రీడాకారులు పోటీల్లో పాల్గొన్నారు. మిగతా 2లో

# కస్తూరిబా విద్యార్థులకు అస్వస్థత

- ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య చికిత్సలు, క్షేమంగా విద్యార్థులు
- పాఠశాలలో విద్యార్థులు అందరిని పరిశీలించిన వైద్యాధికారులు




ఆసుపత్రిలో విద్యార్థులను పరామర్శిస్తున్న అధికారులు

# పల్లె సీమలకు ప్రగతి కళ..!

(మొదటి పేజీ తరువాయి)

కల్పన నిమిత్తం విస్తృతంగా పనులు వేగవంతం అయ్యేలా జిల్లా యంత్రాంగం పనిచేస్తుంది. డ్వామా మరియు పంచాయతీరాజ్ శాఖలను సమన్వయ పరిచి గ్రామీణ ప్రాంతాలలో రైతుల జీవన ప్రమాణాలు నికర ఆదాయం మార్గాల పెంపుదలకు పనులను ముమ్మరం చేసింది. గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టిన ఈ కార్యక్రమాల పై రైతులు,ప్రజల నుండి హర్షాతిరేకలు వ్యక్త మవుతున్నాయి.

**పాడి రైతుల కోసం గోకులాలు :** రాష్ట్ర ప్రభుత్వం పాడి రైతుల ప్రయోజనార్థం గోకులాల నిర్మాణాలను చేపట్టింది. జిల్లాలో సన్న,చిన్నకారు రైతులు తమ స్థలం అనుకూలతను బట్టి 2పశువులు ఉన్న వారికి యూనిట్ రూ. 1. 15లక్షలు,4పశువులు కలిగిన వారికి రూ. 1. 85లక్షలు,6పశువులు ఉన్న వారికి రూ. 2. 30లక్షల ఉపాధి మెటీరియల్ నిధులు మంజూరు చేశారు. ఇందులో కేవలం రైతు 10శాతం భరించగా మిగిలిన 90శాతం ఉపాధి నిధుల నుంచి మంజూరు చేశారు. అదేవిధంగా 20గొర్రెలు,మేకల షెడ్లు వేసుకునే వారికి యూనిట్ ధర రూ. 1. 30లక్షలు,50 పశువులు కలిగిన వారికి రూ. 2. 30లక్షలు అలాగే కోళ్లఫారాలకు 100కోళ్ల యూనిట్‌కు ఒక యూనిట్ రూ. 87వేలు,200కోళ్లు ఉన్న వారికి రూ. 1. 32లక్షలు మంజూరు చేశారు. మేకలు,గొర్రెలు,కోళ్ల పెంపకం దారులకు 70 శాతం రాయితీతో ఉపాధి నిధులు మంజూరయ్యాయి. జిల్లా వ్యాప్తం గా 1020షెడ్ల నిర్మాణానికి రూ. 29. 92కోట్ల నిధులు మంజూరు కాగా ఇప్పటికే 605షెడ్ల నిర్మాణం పూర్తయి మిగిలినవి తుది దశలో ఉన్నాయి.

**ఫారం ఫండ్లు,ఉద్యాన తోటల పెంపకం :** జిల్లాలో రూ. 4. 5కోట్ల అంచనాతో 1252ఫారంఫండ్లు మంజూరయ్యాయి. ఇందులో 274పనులు చేపట్టి ఇప్పటికీ 53పనులు పూర్తి చేశాం,మిగిలినవి పురోగతిలో ఉన్నాయి. అలాగే చిన్న,సన్న కారు రైతుల సుస్థిర అభివృద్ధి కోసం రూ. 37. 36కోట్ల అంచనాతో 44,152ఎకరాలలో 100శాతం రాయితీతో మామిడి,సపోట,చీని,నిమ్మ తదితర పండ్ల తోటల పెంపకం పనులు చేపట్టి పూర్తి చేయడం జరిగింది. పల్లెపం డుగ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ శాఖ ద్వార ఉపాధి నిధులతో రూ. 67. 58కోట్లతో గ్రామాల్లో సిసిరోడ్లు,బిటి,డబ్ల్యుబిఎం రహదారు లు,ప్రహరి గోడల నిర్మాణం తదితర పనులకు సంబంధించి 830పనులను చేపట్టి 790పూర్తి చేయడం జరిగింది. మిగిలిన పనులు త్వరలో పూర్తి కానున్నాయి.



మినీ గోకులం షెడ్డు నిర్మించుకున్న రైతు మహబూబ్ భాషా

**మినీ గోకులం పాడి రైతులకు వరం : మహబూబ్ బాషా, తడకనపల్లె గ్రామం,కల్లూరు మండలం :** మా సొంత స్థలంలో 6పశువులకు మినీ గోకులం నిర్మించుకున్నాను. యూనిట్ విలువ రూ. 2. 30లక్షలు కాగా ఉపాధి హామీ పథకం ద్వారా 90శాతం సబ్సీడీతో నిర్మాణం పూర్తి చేశాం. ఇంతకుముందు నావద్ద ఉన్న పశువులను చెట్టు కింద ఖాళీ స్థలంలో కట్టేసేవాడిని దీనివలన సమస్యలు ఉండేవి. మినీ గోకులం నిర్మించుకోవడం వలన ఎంతో ఉపయోగం ఉంది. ఇది పాడి రైతులకు ఎంతో వరంగా మారింది.

**పండ్లతోటల సాగుకు ఎంతో ప్రయోజనం చేకూరింది : చాకలి సుంకన్న,రైతు,పొట్లపాడు గ్రామం,దేవనకొండ మండలం :** మాకు



పండ్లతోటల పెంపకం చేపట్టిన రైతు చాకలి సుంకన్న

గ్రామంలో ఉన్న పొలంలో మూడెకరాలలో ఉపాధి హామీ పథకం ద్వారా మామిడి పండ్ల మొక్కలు నాటడానికి గుంతలు తీయించారు. అలాగే ప్రభుత్వం వారే మొక్కలను వాటి పెంచడానికి అవసరమైన ఎరువులను సరఫరా చేశారు. పొలాన్ని దున్నుకోవడానికి ఎకరాకు రూ. 1000లు చొప్పున నగదును కూడా ఇచ్చారు. దీంతో పండ్ల తోటల పెంపకానికి ఎంతో దన్నుగా నిలిచింది. చాలా సంతోషంగా ఉంది. రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# కస్తూరిబా విద్యార్థులకు అస్వస్థత

**బండి ఆత్మకూరు రూరల్, మేజర్ న్యూస్ :**
మండల కేంద్రంలోని కస్తూరిబా బాలికల పాఠశాలలో మంగళవారం రాత్రి ఆరవ తరగతి చదువుతున్న నలుగురు విద్యార్థులు నక్షత్ర మహాలక్ష్మి, సిరి, చంద్రిక,అస్వస్థతకు గురయ్యారు. విరోచనాలు వాంతులు లక్షణాల కనబడడంతో స్థానిక బండి ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు అందజేశారు. అనంతరం నంద్యాల ప్రభుత్వా సుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందజేశారు. వైద్య పరీక్షల అనంతరం అక్కడి వైద్యాధికారులు బుధవారం విద్యార్థులు ఆరోగ్య పరిస్థితి నిలకడంగా ఉండడంతో డిశ్చార్జ్ చేశారు. గత ఆదివారం కస్తూర్బా పాఠశాలలో చికెన్ సరిగా ఉడకక పోవడంతో, అలాగే క్యాలీఫ్లవర్ లో చిన్నచిన్న పురుగులు గుర్తించినట్లు అక్కడున్న విద్యార్థులు స్థాని క వైద్యాధికారులకు డాక్టర్ సవిత డాక్టర్ భావనా రెడ్డిలకు బుధవారం తెలియజేశారు. సోమవారం నులిపురుగుల జాతీయ నివారణ దినోత్సవం కార్యక్రమంలో భాగంగా వైద్యాధికారులు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయడంతో దాని ప్రభావం వల్ల వాంతులు విరేచనాలు అయ్యాయని అందరు భావించారు. వైద్యాధి కారులు విద్యార్థులతో మాట్లాడగా మాత్రలు వేయడానికి ముందు రోజు నుండే వాంతులు, విరోచనాలు అవుతున్నాయని వైద్యాధికారు లకు విద్యార్థులు తెలపడం గమనార్హం. బుధవారం వైద్యాధికారులు డాక్టర్ భావనరెడ్డి డాక్టర్ సవిత కస్తూర్బా పాఠశాలలోని విద్యార్థులందరి ఆరోగ్యంపై సిబ్బందితో పిహెచ్ఎన్ మాధవి ఎమ్ ఎల్ హెచ్ పి మనీషాతో కలిసి పరీక్షించారు. మండల ఎంపీడీవో దస్తగిరి ఆదేశాలతో ఎంఈఓ యశోద మోహన్ రెడ్డిలు ప్రిన్సిపాల్ ద్రాక్షాయని విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలు అందేలా ప్రభుత్వ ఆసుపత్రిలో పర్యవేక్షించారు.

ఇరువర్గాల మధ్య దాడులు..

## కేసు నమోదు

**హొళగుంద,మేజర్‌న్యూస్‌:** హొళగుంద పోలీసు స్టేషన్ పరధిలోని ఎల్లార్తి గ్రామంలో బుధవారం ఇరు వర్గాలపై దాడులు జరగగా కేసును నమోదు చేసినట్లు ఎస్ఐ బాల నరసింహులు విలేకరులకు తెలిపారు. ఎస్ఐ చెప్పిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. గ్రామానికి చెందిన కె. దర్గప్ప అనే వ్యక్తిని అదే గ్రామానికి చెందిన కె. బందప్ప మరో నలుగురు వ్యక్తులు కర్రలతో కోట్టి గాయ పరిచి చంపుతాతనని బెదరించినందుకు బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసును నమోదు చేసి విచారణ చేస్తున్నామన్నారు. ఆదే గ్రామానికి చెందిన కె. బసప్ప అనే వ్యక్తి గ్రామంలో వెళ్తున్న సమయంలో అతివేగంగా ట్రాక్టర్‌ను నడుపుకుని వస్తున్న గాదిలింగను ప్రశ్నించినందుకు నలుగు రు వ్యక్తులు కలిసి బసప్పను కోట్టి గాయ పరిచా రని బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసును నమోదు చేసి విచారిస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## సమ్మెకాలపు ఒప్పందాలను అమలు చేయాలి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** మున్సి పల్ కార్మికుల సమస్యలు పరిష్క రించి సమ్మెకాలపు ఒప్పందాలను అమలు చేయాలని సిఐటి పట్టణ కార్యదర్శి రామ్‌నాయక్, ఉపాధ్య క్షులు రణధీర్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు పెద్ద నాగరాజు, తిమ్మయ్య, గొడుకు రాజు, సువర్ణమ్మలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు సమస్యల పరిష్కారం కోసం రెండవ రోజు సమ్మెను కొనసాగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రిటైర్‌మెంట్ బెనిపిట్స్, ఎక్స్‌గ్రేషియా, దహన సంస్కారాలకు ఆర్థిక సహాయాన్ని పెంపుచేయాలని అన్నారు. మున్సిపల్ కార్మికులు సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులందరిని పర్మినెంట్ చేయాలని అన్నారు. మరణించిన వారి కార్మికుల కుటుంబాల్లో ఒకిరికి ఉద్యోగం ఇచ్చి ఆదు కోవాలన్నారు. మున్సిపల్ కార్మికులను ప్రైవేటు సంస్థలకు అప్పగించాలని చూస్తున్నారని, ప్రభుత్వం ప్రయత్నాన్ని విరమించుకొని ఉద్యోగ భద్రత కల్పిస్తు వారి సంక్షేమానికి కృషి చేయాలని కోరారు. వినోద్ కుమార్, సతీష్, రమేష్, జాన్సన్‌రాజు, స్వామినాథం, హోసన్న, జయన్న, మరియమ్మ, మేరమ్మ, కుమారి, జీవరత్నమ్మ, మున్నెమ్మ పాల్గొన్నారు.



సమ్మె చేస్తున్న మున్సిపల్ కార్మికులు

జెఇఇ మెయిన్స్‌లో ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించిన

# మాజీ రాజసభ్య సభ్యులు టీజీ.వెంకటేష్

(మొదటి పేజీ తరువాయి)

ఇదే అకాడమీలో చదువుకున్న బి. నవదీప్ 94. 3 శాతం, కార్తీకర్‌రెడ్డి 93. 95 శాతం, వైవై రాజు 93. 84శాతం, బి. మధుసూధన్ 90. 15 శాతం మార్కులు సాధించారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను మాజీ మంత్రి టి. జి. వెంకటేష్ బుధవారం అభినందిం చారు. గ్రామీణ పేద విద్యార్థులు మంచి మార్కులు సాధించి ప్రతిభ కనబరచడాన్ని ఆయన ప్రశంసించారు. ర్యాంకుల సాధనలో విద్యార్థులకు అండగా నిలిచిన అధ్యాపకులను, విద్యార్థుల తల్లిదండ్రులను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. అకాడమీ డైరెక్టర్ ఉమామహేశ్వరప్పను ఆయన అభినందించారు. విద్యార్థులకు భవిష్యత్తులో ఎలాంటి సహకారం కావాలన్నా సహకరిస్తానని టి. జి. వెంకటేష్ హామీ ఇచ్చారు.

# మిరపలో తాలు.. రైతన్నకు నష్టాలు

(మొదటి పేజీ తరువాయి)

కోత కోసి కల్లంలో ఆరబెట్టి గ్రేడింగ్ చేసిన మిరప రైతులకు తాలు కన్నీళ్లు తెప్పిస్తుంది. ఎకరాకు రూ. లక్షన్నర మట్టిలో పోసి రాత్రి పగలు ఎంతో కష్టపడి పండించిన ఎర్రబంగారం మిర్చి దిగుబడిలో దాదాపు 30 నుంచి 40 శాతం తాలు కాయలే కనిపిస్తున్నాయని రైతన్నలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీంతో ధర రాక అన్నదాతలు ఆవేదన చెందుతున్నారు. తాలు కాయలను మార్కెట్ కు తీసుకెళ్ళితే దాన్ని వ్యాపారస్తులు కనీసం రూ. 5 వేలకు కూడా కొనుగోలు చేయడం లేదని రైతులు వాపోతున్నారు. ఈసారి ఎక్కువ శాతం తాలు ఉండడంతో కనీసం పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదని మనోవేద న చెందుతున్నారు. ఈ ఏడాది పెట్టుబడి వ్యయం రెట్టింపు కావడంతో నష్టపోయామని రైతులు కన్నీటి పర్యంతమయ్యారు. అంతేగాక ప్రకృతి సైతం రైతుకు సహకరించలేదు. అయితే అతివృష్టి, లేదంటే అనావృష్టి, అకాల వర్షాలు మిర్చి రైతులను దెబ్బతీశాయి. మిరప పంట కోత కోసేది ఒక ఎత్తయితే దాన్ని కల్లంలో ఆరబోసి ఎర్ర కాయలు, తెల్ల కాయలను (గ్రేడింగ్) వేరు చేయడానికి ఒక్కొక్క కూలీకి రూ. 350లకు పైగా కూలీ ఇవ్వాల్సిన పరిస్థితులున్నాయని రైతన్నలు గగ్గోలు పెడుతున్నారు. విత్తనాలు నాటిన నాటి నుంచి ఎరువులు, మందుల పిచికారీ చేస్తూ కంటికి రెప్పలా కాపాడుకున్న పంటలు బ్లాక్ త్రిప్స్, ఎర్రనల్లి, ముడుత ఇలా రకరకాల కారణాలతో మిరప పంటపై ఈసారి కూడా అవి తీవ్రప్రభావమే చూపాయి. దీనికితోడు కాయ దశలో తుఫాన్ల ప్రభావంతో కాయపై మచ్చ ఏర్పడింది. దీంతో కాయ నాణ్యత దెబ్బతిని తాలు శాతం పెరగడం వల్ల ఎకరాకు 10 నుంచి 14 క్వింటాళ్లు మించి దిగుబడి రావడం లేదని రైతులు బోరుమంటున్నారు.

# కిక్ బాక్సింగ్‌లో జిల్లాకు పతకాలు

(మొదటి పేజీ తరువాయి)

అందులో 24మంది క్రీడాకారులకు పతకాలు రావడం జరిగింది. ఏపి నుంచి 3బంగారు,9వెండి,12కాంస్య పతకాలు రావడం జరిగింది. అందులో మన కర్నూలు జిల్లాకు చెందిన త్రినాథ్ కిక్ బాక్సింగ్ అకాడమీ క్రీడాకారులు సీనియర్ విభాగంలో గుర్రం జయకళ్యాణ్ పాయింట్ ఫైల్ ఈవెంట్‌లో 69కేజీల వెయిట్ విభాగంలో వెండి మెడల్ మరియు గుర్రం హరి కళ్యాణ్ రింగ్ ఫైల్ లౌకిక్ 75కేజీల విభాగంలో వెండి మెడల్ మరియు ఉప్పరి ఉపేంద్ర పాయింట్ ఫైటు 63కేజీల విభాగంలో కాంస్య మెడల్,జూనియర్ కేటగిరి విభాగంలో బొడ్డు బోయిన ఈశ్వర్ పాయింట్ ఫైవ్ 63కేజీల విభాగంలో వెండి మెడల్,కిట్ లైట్ విభాగంలో 63కేజీ విభాగంలో వెండి మెడల్ సాధించారు. జిల్లాకు పతకాలు సాధించిన వారందరిని మరియు కోచ్ నరేంద్రను జిల్లా కలెక్టర్ రంజిత్‌భాషా అబినందించారు. జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని క్రీడాకారులకు సర్టిఫికేట్,మెడల్ ఇచ్చి అభినందించారు.

# రూ.53లక్షలు మోసపోయిన రిటైర్డ్ కోర్టు ఉద్యోగి

(మొదటి పేజీ తరువాయి)

వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు వన్ టౌన్ సిఐ రామయ్యానాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# పీఎం సూర్య ఘర్ ను సద్వినియోగం చేసుకోండి

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన సోలార్ పథకాన్ని గృహ వినియోగదారులంతా సద్వినియోగం చేసుకోవాలని డిప్యుటీ ఈఈ బీవీ నాగేంద్ర ప్రసాద్, ఏఈ ప్రసన్న ఆంజనేయులు పేర్కొన్నారు. బుధవా రం స్థానిక సోమప్ప సర్కిల్ లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఏడాది ఈ సోలార్ సబ్సిడీ పథకం అమల్లోకి వచ్చిందని, ఇంతవరకు 300పైగా గృహ వినియోగదారులు ఆన్లైన్లో రిజిస్టర్ చేసుకున్నారని, వీరిలో ఇప్పటివరకు కొంతమందికి సోలార్ రూఫ్ టాప్ను అమర్చామని వివరించారు. విద్యుత్ వినియోగ చార్జీలను తగ్గించుకునేందుకు వినియోగించుకోవాలని సూచించారు. సొంత ఇల్లు, విద్యుత్ కనెక్షన్ ఉన్నవారెవరైనా సూర్య ఘర్ వెబ్‌సైట్‌లో సులభంగా రిజిస్ట్రేషన్ చేయించుకోవచ్చున్నారు. సమీప విద్యుత్ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న విద్యుత్ శాఖ అధికారులు

# మద్దిగుండం చెరువు జలవివాదం సద్దుమణిగేనా..!



- రైతుల సమస్యకు అధికారులు పరిష్కారం చూపరా..!
- రెండు గ్రామాల మద్దిగుండం చెరువు సమస్య తీరేనా..
- త్రీ మెన్ కమిటీ ఉన్నట్టా.. లేనట్టా..!
- త్వరలో సమస్య పరిష్కరిస్తాం ..ఆర్డీవో నాగజ్యోతి
- డ్రోన్ కెమెరాలతో పోలీసులు ప్రత్యేక నిఘా


పోలీసుల ఆధ్వర్యంలో భారీ బందోబస్తు..

**మిడుతూరు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మద్దిగుండం చెరువు నీటి వాడకంపై జలకనూరు, సుంకేసుల గ్రామాల రైతులు అధికారులతో సమావేశానికి బుధవారం హాజరయ్యారు. ముందుగా సమావేశానికి రెండు గ్రామాల రైతులతో సమావేశం నిర్వహించారు. జలకనూరు గ్రామానికి చెందిన రైతులు ఆర్డీఓ నాగజ్యోతి దృష్టికి తీసుకెళ్తూ ఆయకట్టు రైతులము మాకు కింది పొలాలకు నీరు కాలువల ద్వారా అందడం లేదని సుంకేసుల గ్రామానికి చెందిన కొంతమంది రైతులు 130 మోటార్లను అక్రమ విద్యుత్ కనెక్షన్ తో నీరు పారించుకుంటున్నారని వారి వల్ల మా భూములకు నీరు అందడం లేదని దీనిపై గతంలో మేము ఫిర్యాదు చేయగా అధికారులు అందరూ కలిసి ఖరీఫ్ సీజన్ వరకు ఆగండి వారు అంతవరకే పంట పండిస్తారని గతంలో త్రీ మెన్ కమిటీ సభ్యులు హామీ ఇచ్చారు .అయినప్పటికీ ఉన్నతాధికారుల ఆదేశాలను పక్కన పెట్టి రెండో పంట రబిసీజన్ పంటలు వేసుకుంటున్నారు . మాకు పంటకు నీరందడం లేదని నష్టపోతున్నామని మేము సుంకేసుల గ్రామ రైతులకు మోటర్లు బిగించుకోవద్దని పలుమార్లు విజ్ఞప్తి చేసిన కొందరు అధికారులు తప్పిదం వల్ల చెరువుకు అక్రమ విద్యుత్ కనెక్షన్లు ఇచ్చారని చర్యలు తీసుకోవడం లేదని రైతులు వాపోయారు. అనంతరం జలకనూరు గ్రామ రైతులు మాట్లాడుతూ మాకు మాత్రమే హక్కు ఉందని ,మద్దిగుండం చెరువులో నీటిని ఖాళీ చేస్తున్నారని ,నీరు పంట చేతికి వచ్చే సమయానికి చెరువులో చుక్కనీరు ఉండడం లేదని అధికారుల ముందు వాపోయారు. దీనికి సంబంధించిన అధికారులు తూమును మరమ్మతు చేసి నీటిని అనవసరంగా వృధా కాకుండా కాపాడుతామని ఇరిగేషన్ అధికారులు హామీ ఇచ్చారు. ఖరీఫ్ సీజన్ వరకు నీటిని సుంకేసుల రైతులు వినియోగించుకోవాలని ,రబీ సీజన్ కు రెండో పంటవేయొద్దని అధికారుల ముందు రైతులు ఒప్పుకోవడంతో రైతులతో ఒప్పంద సంతకాలు చేయించారు ఇరు గ్రామల రైతుల సమన్వయంతో సాగునీటి వినియోగ సమస్య పరిష్కారం అయ్యింది అని అధికారులు తెలిపారు. తర్వాత రబి సీజన్లో అందరికి అమోదం అయ్యేలా నాయకులను అధికారులను కలిసి ఎస్ఆర్బిసి కాలువ నుండి నీటిని చెరువు కు తరలించేలా ప్రయత్నం చేస్తామని అంతవరకు ఇరు గ్రామాల రైతులు సమస్యను పెంచుకోవద్దని అధికారులు కోరారు అంతేకాకుండా ఇరు గ్రామాల రైతులు అన్యాయానికి గురికాకుండా కాపాడుతామని ఆర్డిఓ నాగజ్యోతి అన్నారు. ఒక రైతు 10 ఎకరాలుకౌలుకు తీసుకొని పంట వేసుకోగా చుక్క నీరు అందడం లేదని నష్టపోతున్నానని దీనిపై శాశ్వత పరిష్కారం చూపితేబాగుంటుందని అధికారుల ముందు వాపోయాడు. గతంలో చెప్పారు మళ్లీ ఇదే చెప్తా ఎలా.? కాలయాపన తప్ప మీరు చేసేది ఏమీలేదని అధికారిపై ఒక రైతు అసహనంవ్యక్తం చేశాడు. దాదాపుగా జలకనూర్ గ్రామంలో 2,850 ఎకరాల ఆయకట్టు రైతులు పంట పండిస్తున్నారు వారికి కూడా సరిగా నీరు అందకపోవడంతో సమస్య ఇంతవరకు వచ్చిందని గతంలో మేము అడగలేదని జలకనూరు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. సుంకేసులరైతులు మేము తక్కువ రైతులు మాత్రమే ఉన్నామని మాకు ఆన్యాయం చేయవద్దని వారు కోరారు. సుంకేసుల రైతుల విజ్ఞప్తి మేరకు ఇరిగేషన్ డెవలప్మెంట్ ద్వారా శాశ్వత పరిష్కారం చూపిస్తామని అంతవరకు సమస్య సద్దుమనగాలని ఆర్డిఓ నాగజ్యోతి కోరారు రైతు బాగుంటే దేశం బాగుంటుంది రైతులే గొడవపడితే ఎలా అని ఎన్నో సమస్యలు పరిష్కరించాం ఈ సమస్య కలెక్టర్ తీసుకెళ్లి పరిష్కరించేంతవరకు రైతుల ఓపిక పట్టుకోవాలని రైతులకు డి.ఎస్.పి రామాంజి నాయక్ కోరారు ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జయశంకర్ ఇరిగేషన్ ఈ ఈ రఘురామిరెడ్డి ఎమ్మార్వో శ్రీనివాసులుఏడి శ్రీనివాసులు ఏఈ క్రాంతి కుమార్ ఏఈఈ వేద నారాయణస్వామి, ఏవో పీరు నాయక్, నందికొట్కూర్ సిఐ సుబ్రహ్మణ్యం, ఎస్సైలు ఓబులేష్, శరత్ కుమార్ రెడ్డి పోలీస్ సిబ్బంది రెవెన్యూ సిబ్బంది డి టి షనావాజ్ ఆర్ ఐ జహంగీర్ భాషరై,తులు పాల్గొన్నారు.

## సోలార్ ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహన


విద్యార్థులకు సోలార్ పద్ధతులను వివరిస్తున్న ఇంజనీర్

**నంద్యాల నూనెపల్లె, మేజర్న్యూస్ :** నెరవాడ శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు మిట్టకందాలలో ఉన్న సోలార్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్‌ను సందర్శించినట్లు ప్రిన్సిపల్ సుబ్రహ్మణ్యం తెలిపారు. సోలార్ ప్రాముఖ్యతపై సోలార్ పవర్ ఇంజనీరింగ్ అవగాహన కల్పించారు. విద్యార్థులకు ప్రాక్టికల్‌గా వివరించారు. ఈకార్యక్రమంలో హెచ్ఓడి శేషయ్య, అధ్యాపకులు రవిచంద్ర, నాగరాజు, ఉమాదేవి, బిటెక్ సీఎస్ఈ విద్యార్థులు పాల్గొన్నారు.

## అబాకస్ రాష్ట్రస్థాయి పోటీల్లో విద్యార్థినీ ప్రతిభ



**నంద్యాల నూనెపల్లె, మేజర్న్యూస్ :** పట్టణంలోని నడిగడ్డలోని మాస్టర్ పబ్లిక్ పాఠశాల విద్యార్థిని పటాన్ రిజ్వానా ఖాతున్ రెంతో తరగతి విద్యార్థిని విజయవాడలో జరిగిన అబాకస్ వేదిక్ మ్యాథ్స్ రాష్ట్రస్థాయి పోటీల్లో స్టార్ జూనియర్ లెవెల్ వన్‌లో మూడో బహుమతి సాధించినట్లు కరస్పాండెంట్ హలీమా తెలిపారు. మాస్టర్ పబ్లిక్ పాఠశాలల్లో అబాకస్ వేదిక్ ప్రవేశపెట్టిన మొట్టమొదటి సంవత్సరంలోనే రాష్ట్రస్థాయి బహుమతి సాధించినందున అభినందన కార్యక్రమం ఏర్పాటు చేసి అభినందించారు. పాణ్యం కేఆర్ హైస్కూల్‌లో జోనల్ స్థాయిలో జరిగిన పోటీలలో కూడా విజయం సాధించినట్లు తెలిపారు. విజయవాడలో మనం కల్యాణ వేదికలో ఈనెల 9వ తేదీన జరిగిన పోటీలలో రాష్ట్రస్థాయిలో తృతీయ బహుమతి సాధించడం చాలా సంతోషకరమన్నారు.

## ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడం సిగ్గుచేటు



**ఆదోని రూరల్, మేజర్ న్యూస్ :**
ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడం సిగ్గుచేటని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అజయ్‌బాబు, మండల కార్యదర్శి కల్లుబావి రాజు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు తలొగ్గి కార్మికులు దేశ స్వాతంత్ర్యానికి ముందే సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా మారుస్తూ, కార్మికులను కట్టుబానిసలుగా చేసి విధానాలకు స్వస్తి పలకాలని, లాభాల బాటలో నడుస్తున్న అనేక ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించడాన్ని పూనుకోవడం సిగ్గుచేటని, మూడు కోడ్‌లను అమలు చేసి మరో కోడ్‌ను పార్లమెంట్‌లో ఆమోదించి ఏప్రిల్ మొదటి నుండి కొత్త చట్టాలను అమలు చేసి కార్మికులను కట్టు బానిసలుగా చేసి విధానాలు అవలంభిస్తుందన్నారు. స్థానిక మార్కెట్‌యార్డులో ఏఐటీయుసీ అనుబంధ కార్మిక సంఘమైన మార్కెట్ యార్డు హమాలీ కార్మిక సంఘం నాయకులతో కలిసి కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయుసీ జిల్లా సహాయ కార్యదర్శి ఓబి నాగరాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి వెంకన్న, హమాలీ సంఘం నాయకులు కృష్ణ, సామేల్, వీరన్న, రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ డీఈవోను అభినందించిన ప్రైవేటు స్కూల్ అసోసియేషన్


డిప్యూటీ డీఈవోను సన్మానిస్తున్న ప్రైవేటు స్కూల్స్ కరస్పాండెంట్లు

**నంద్యాల అర్బన్, మేజర్ న్యూస్ :** నంద్యాల జిల్లా డిప్యూటీ డీఈవోగా నియమితులైన శంకర్ ప్రసాద్‌ను ఏపీ ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ కరస్పాండెంట్లు బుధవారం అభినందించారు. డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్‌గా శంకర్ ప్రసాద్ నియామకంపై కరస్పాండెంట్లు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించారు. రాబోయే రోజుల్లో ప్రైవేటు పాఠశాలలకు అండగా ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. మృధు స్వభావి, మంచి వ్యక్తి, సహాయం చేసే వ్యక్తిత్వం ఉన్న వ్యక్తిని డిప్యూటీ డీఈవోగా నియమించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ రాయలసీమ రీజియన్ అధ్యక్షుడు దస్తగిరి, ఆప్సా పొలికల్ సలహాదారుడు సుబ్రహ్మణ్యం, సమతా విద్యానికేతన్ కరస్పాండెంట్ బాలచంద్రుడు, కానాల నారాయణ స్కూల్ కరస్పాండెంట్ పాండే, సాయి ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ భద్దిన వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు



**కోసిగి మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన కోసిగిలో ముమ్మరంగా పారుశుద్ధ్య ఏనులను చేపట్టడం జరుగుతుంది. సర్పంచ్ అయ్యమ్మ, పంచాయితీ కార్యదర్శి తిరుమలేశ్వరరెడ్డి మాణిక్యరాజు ఆదేశాల మేరకు పారుశుద్ధ్య పనులను చేపట్టారు. కోసిగిలోని ప్రధాన రహదారిపై ఉన్న కాలువలను, మురుగునీటిని, చెత్తాచెదారంను తొలగించారు. గ్రామంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అంటురోగాలు ప్రభలకుండా ప్రజలు జాగ్రత్త వహించాలన్నారు. వేడిచేసిన నీటినే త్రాగాలని ఎక్కడపడితే అక్కడ చెత్తాచెదారంను వేయవద్దని సూచించారు. రాజేష్, పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

## రాయలసీమ మాలల యుద్ధగర్జనను జయప్రదం చేయండి

**కర్నూలు నగరం,మేజర్ న్యూస్ :** ఈ నెల 23వ తేదీన జరిగే రాయలసీమ మాలల యుద్ధ గర్జన సభను జయప్రదం చేయాలని మాల మహానభ రాష్ట్ర అధ్యక్షులు,జేఏసి కన్వీనర్ యాట ఓబులేసు,గౌరవ అధ్యక్షులు మాధవ స్వామి,గోన నాగరాజు,మల్లెల వెంకటరావులు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక ఎస్‌వి రెసిడెన్సి నందు నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో పాల్గొని మాట్లా డారు. మా పోరాటము మాదిగలకు వ్యతిరేకం కాదని మా పోరాట ము ప్రభుత్వాలకు వ్యతిరేకం, ఎస్‌సి వర్గీకరణ అనేది రాజ్యాంగ బద్ధమైనది కాదని,దేశంలో ఎస్‌సి ఉప కులాలు చాలా ఉన్నా యన్నారు. తెలుగు రాష్ట్రాల్లో మాత్రమే వర్గీకరణ చేయాలని ప్రభు త్వాలు మాలలు నష్టపరిచే విధంగా కుట్రపూరితమైన ఆలోచనతో తక్కువ చేసి రిజిర్వేషన్లు తక్కువ కల్పించి, విద్యపరంగా రానీయ కుండ అడ్డుపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ఉద్యోగా ల్లో రానీయకూడదని కుట్ర చేస్తున్నారన్నారు. మా పోరాటం మాది గలకు వ్యతిరేకం కాదని మా పోరాటం ప్రభుత్వాలకు వ్యతిరేకమని వర్గీకరణ రాజ్యాంగపరమైన చట్టబద్దతతో చేయాలనేది మా యొక్క డిమాండ్ అని వెల్లడించారు. అందులో బాగంగానే ఈ నెల 23న స్థానిక ఎగ్జిబిషన్ మైదానంలో నిర్వహించే రాయలసీమ మాలల యుద్ధగర్జన సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వడ్డేపల్లి మాధవస్వామి,మాల మహానాడు నాయకులు మాధవస్వామి,వేల్పుల జ్యోతి,శివశంకర్, లక్ష్మయ్య,కేథార్‌నాథ్,బండి సుధీర్,మాదాసు నాగరాజు,ప్రసాదు, యోగి, బంగి స్వాములు,రవిరాజు,జాన్,శ్యామ్ ఇమ్మానుయేలు,నవీను,శ్రీనివాసులు,దండగేరి లక్ష్మన్న,శివ,బిసన్న పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న యాట ఓబులేసు

సూర్య



# కన్నుల పండుగగా బసవేశ్వర స్వామి రథోత్సవం





**హాలహర్వి,మేజర్ న్యూస్ :** హాలహర్వి మండలంలోని బాపురం గ్రామంలో భక్తుల పాలిట కొంగు బంగారంగా నిలిచే బసవేశ్వర స్వామి రథోత్సవం కన్నుల పండుగగా సాగింది. బుధవారం హాలహర్వి మండలం బాపురం గ్రామంలో ని బసవేశ్వర స్వామి కి చుట్టు పక్కల గ్రామాలతో పాటు కర్ణాటక నుండి భక్తులు అధిక సంఖ్యలో భక్తులు హాజరై బసవేశ్వర రథోత్సవం వేడుకలు నిర్వహించారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు దేవాలయ నిర్వాహకులు అన్నదానం నిర్వహించారు. అలాగే ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి బసవేశ్వర స్వామిని దర్శించుకున్నారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాగేంద్ర, గుండన్న స్వామి, గడ్డం నాగరాజు, పాల్ రెడ్డి,నాగన్న గౌడ్,శివన్నగౌడ్,రాఘవేంద్రరెడ్డి,గాదిలింగ,అంజిలు పాల్గొన్నారు.

# వ్యవసాయ అధికారుల తీరు పట్ల రైతులు అసహనం

- ఉద్దేశ్యపూర్వకంగా యూరియా కొరత సృష్టిస్తున్నారు



సిబ్బందితో సమావేశమైన ఏడిఏ రాజశేఖర్

**బండి ఆత్మకూరు రూరల్,మేజర్ న్యూస్ :** జిల్లాలో బండి ఆత్మకూరు మండల రైతంగంపై యూరియా కొరతను సృష్టిస్తూ సవతి ప్రేమను జిల్లా వ్యవసాయ అధికారులు చూపిస్తున్నారని మండల రైతాంగం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.జిల్లా వ్యవసాయ అధికారులు ఇష్టానుసారంగా రైతులకు యూరియా అన్ని ఇవ్వండి, ఇన్ని ఇవ్వండి అంటూ సిబ్బందితో ఒత్తిడి చేస్తూ మండల రైతాంగాన్ని భయాందోళనకు గురి చేస్తున్నారు.బుధవారం ఏడిఏ రాజశేఖర్ ఏకుడి గ్రామంలోని సహకార సంఘంలో ఎరువులు అమ్మకాని ఆకస్మికంగా తనిఖీ చేశారు రైతులకు మోతాదుకు మించి ఎక్కువ అమ్మ వద్దని అక్కడున్న సిబ్బందికి మౌఖిక ఆదేశాలు జారీ చేశారు. ఎరువుల కోసం వచ్చిన రామాపురం జిసి పాలెం గ్రామానికి చెందిన పలు రైతులను చూసి మీరు ఎందుకు ఇక్కడికి వచ్చారు , మీ గ్రామాలలో ఎరువులను అందుబాటులో ఉంచామని తమపై చిందులు తగ్గినట్లు రైతులు ఆరోపించారు. సక్రమంగా ఎరువులను అందుబాటులో ఉంచితే ఏ కోడూరు సహకార సంఘం కి వచ్చి యూనియన్ తీసుకు పోవాల్సిన అవసరం మాకు ఏంటని అక్కడికి వచ్చిన రైతులు ఏడిఏ పై తీవ్రంగానే అసహన వ్యక్తం చేశారు. అనంతరం మండల కేంద్రంలోని స్థానిక వ్యవసాయ అధికారి కార్యాలయంలో సిబ్బందితో సమావేశం నిర్వహించారు. గ్రామాలలో యూరియా నిల్వలు,ఇంకా అవసరమైన గ్రామాలకు ఇండెంట్ పెట్టుకోవాలని సూచించారు.అయితే మండలంలో ఇప్పటికే 26 వేలకు పైగా ఎకరాలలో రైతులు వరి పంటను సాగు చేయగా ఒక్కొక్క రైతు మూడు నుండి నాలుగు దఫాలుగా కాంప్లెక్స్ ఎరువులతో పాటు యూరియాను కలిపి వాడుతారు.వ్యవసాయ ఉన్నతాధికారులు బాధ్యతారహితంగా రైతులకు ఎరువుల పంపిణీ విషయంలో ఒక్కొక్కరు ఒకరకంగా ప్రవర్తించడంతో మండల రైతాంగం తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. గత ఐదేళ్లలో ఎన్నడు లేని విధంగా యూరియా కొరత రావడం ఏంటని సూటిగా ప్రశ్నిస్తున్నారు. ఉద్దేశపూర్వకంగానే జిల్లా వ్యవసాయ అధికారులు బండి ఆత్మకూరు మండలంలో యూరియా పర్యటన సృష్టిస్తున్నారని రైతులు బహిరంగంగా విమర్శిస్తున్నారు. సరిపడ కావాల్సిన యూరియాను రిటైల్ వ్యాపారస్తులకు అమ్ముకుంటూన్నారని రైతులు తీవ్రంగా అససహనం వ్యక్తం చేస్తున్నారు.మండలంలో యూరియా కొరత దృష్టి మళ్లించడానికి జిల్లా వ్యవసాయ అధికారులు తనిఖీల పేరుతో బండి ఆత్మకూరు మండలంలో నానా హంగామా చేస్తున్నారని ఎప్పటికైనా గమనించి రైతులకు మేలు జరిగేలా జిల్లా కలెక్టర్ తగిన చర్యలు తీసుకోవాలని బండి ఆత్మకూరు మండల రైతాంగం కోరుతున్నారు.

## సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు అందిస్తాం : ఎమ్మెల్యే శ్యాంబాబు



**ఆలూరు,మేజర్ న్యూస్ :** ఆలూరు నియోజకవర్గంలోని దేవనకొండ మండలం కప్పట్రాళ్ల ఫారెస్టు లో వెలసిన శ్రీ కౌలుట్ల చెన్నకేశవ స్వామి రథోత్సవంలో రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మెన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ,రామ చంద్ర నాయుడు దంపతుల ఆహ్వానం మేరకు పత్తికొండ ఎమ్మెల్యే శ్యాం బాబు,జిల్లా టీడీపీ అధ్యక్షులు తిక్కారెడ్డి,టీడీపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి వైకుంఠం శివ ప్రసాద్, తుగ్గలి నాగేంద్ర, మండల కన్వీనర్ విజయ్ గౌడ్ లు పాల్గొని రథోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో చంద్రబాబు చేపట్టిన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి తీరుతామని వైసీపీ అధినేత జగన్ అసెంబ్లీకి రాకుండా ప్రెస్ మీట్లతో కాలం గడుపుతున్నారని అన్నారు.ఐదేళ్ల కాలం విదేశాల్లో,పక్క రాష్ట్రంలో తల దాచుకుంటున్నారని అన్నారు. అసెంబ్లీకి రాకుండా తన ఎమ్మెల్యే లను పంపకుండా ఓటు వేసిన ప్రజలను అపహాస్యం చేస్తున్నారని జగన్ అసెంబ్లీకి వచ్చి ప్రజల సమస్యలపై చర్చించాల్సిన అవసరం ఉందని అన్నారు.కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఉచ్చీరప్ప,మల్లయ్య, రామారావు నాయుడు, వెంకట గౌడ్, రంగన్న లు పాల్గొన్నారు.

## హాజరుతో సంబంధం లేకుండ పరీక్షలకు అనుమతించాలి

**కర్నూలు నగరం ,మేజర్ న్యూస్ :** హాజరుతో సంబంధం లేకుండ డిగ్రీ విద్యార్థులను సెమిస్టర్ పరీక్షలకు అనుమతించాలని బిసి స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్‌బాబు అన్నారు. బుధవారం బిసి స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్‌బాబు,విద్యార్థులు వారి తల్లిదండ్రులతో కలిసి క్లస్టర్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ వేణుగోపాల్‌కు వినతిప్రతం అందచేశారు. ఈ సందర్బంగా ఆనంద్‌బాబు మాట్లాడుతూ విద్యార్థుల గైర్హాజరుకు గల కారణాలను పరిశీలించి డిగ్రీ విద్యార్థులను తదుపరి సెమిస్టర్ పరీక్షలకు అనుమతించాలని వైస్ చాన్సలర్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు జయకృష్ణ,ఆనంద్,చందు,జతిన్ తదితరులు పాల్గొన్నారు.



వైస్ చాన్సలర్‌కు వినతిప్రతం అందచేస్తున్న ఆనంద్‌బాబు,విద్యార్థులు

## వెలుగోడులో పల్లెవనం కార్యక్రమం



**వెలుగోడు, మేజర్‌న్యూస్ :** శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు టీడీపీ మండల అధ్యక్షులు అన్నారపు శేషి రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం వెలుగోడు పట్టణంలోని 5వ సచివాలయం వద్ద పల్లెవనం కార్యక్రమంను అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ అధికారులు, తెదేపా, జనసేన, బీజేపీ నాయకులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా తహశీల్దార్ శ్రీనివాసులు గౌడు మాట్లాడుతూ మొక్కలు నాటడం పల్లె ప్రగతికి సోపానమని అన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మధుసుధన్ రెడ్డి, ఎన్ఆర్ఈజిఎస్ ఏపీఓ మల్లికార్జున, ఫారెస్టర్ గోపీ, పంచాయతీ కార్యద ర్శి సుంకన్న, టీడీపీ నాయకులు, మాజీ సర్పంచు అబ్దుల్ కలాం, పాల శంకర్ రెడ్డి, డా.జాకీర్ హుస్సేన్, జనసేన పార్టీ నాయకులు షాలు బాషా, అమీర్ హంజా, బీజేపీ నాయకులు ప్రతాప్ ఆచారి, టీడీపీ నాయకులు, ఫారెస్ట్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 15రోజుల్లో వైద్య మిత్ర సమస్యలు పరిష్కరించాలి



వినతిపత్రం అందచేస్తున్న వైద్య మిత్ర నాయకులు

**కర్నూలు క్రైం,మేజర్ న్యూస్ :** ఏపి వైద్య మిత్ర ఎంప్లాయిస్ యూనియన్ బుధవారం ఎన్‌టిఆర్ వైద్య సేవలో 17సం॥లుగా పనిచేస్తున్న వైద్య మిత్ర టీం లీడర్లు మేనేజర్ ఉద్యోగ భద్రత మరి ఉద్యోగం యొక్క విధి విధానాల కోసం గతంలో సిఈఓగా పనిచేసిన లక్ష్మీషాకు వినతిపత్రం ఇవ్వగా పరిష్కారం కోసం ఎదురుచూస్తుంటే ఆయన ట్రాన్స్‌ఫర్ అయ్యారు. ఆయన స్థానంలో సిఈఓగా మంజూల రావడంతో ఆమెను కలిసి సమస్యలు వివరించడం జరిగిందన్నారు. పరిష్కారానికి 15రోజులు టైం ఇచ్చారని అంతవరకు నిరసనగా నల్ల బ్యాడ్జీలతో ఉద్యోగానికి వెళ్తామని దశలవారిగా అధికారులకు సమస్యలను వివరిస్తామని ఏపి వైద్య మిత్ర ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు తెలిపారు.

## తక్కువ పెట్టుబడితో ప్రకృతి వ్యవసాయం చేసుకోవాలి




మాట్లాడుతున్న ఎంపీడీఓ మేరీ

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్ :** గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం వచ్చే విధంగా ప్రకృతి వ్యవసాయం చేసుకోవాలని అధికారులు అవగాహన కల్పించాలని ఎంపీడీఓ మేరీ తెలిపారు. బుధవారం స్థానిక మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో ఐఎఫ్‌సి క్లస్టర్ కన్వర్జెన్సీ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో పలు శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిపిఎఫ్ సురేష్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం చేయడం వల్ల ఖర్చు తగ్గుతుందని అన్నారు. రసాయన ఎరువుల వాడకం తగ్గించి సేంద్రీయ ఎరువులను వాడాలని అన్నారు. సమీకృత వ్యవసాయం, అంతర్ పంటల గురించి అవగాహన కల్పించారు. హార్టికల్చర్ కింద పంటలు వేసుకున్నట్లు అయితే ప్రభుత్వం 100 శాతం సబ్సీడి ఉంటుందని అన్నారు. జీవనోపాధుల గురించి 10 రకాలను గ్రామాల్లో ప్రతి కుటుంబం కలిగి ఉండాలని అన్నారు. ప్రతి రైతు సేంద్రీయ వ్యవసాయంపై ఆసక్తి పెంచుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారి మహేష్, ఏపీఎం పుల్లయ్య, పశు వైద్యాధికారి భువనేశ్వరీ, ఎన్ఆర్ఈజిఎస్ ఈసి శ్రీనివాసులు, రైతులు, మహిళా రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన తహశీల్దార్‌గా హరి ప్రసాద్ రాజు



**దేవనకొండ మేజర్ న్యూస్ :** దేవన కొండ మండల నూతన తహశీల్దార్‌గా హరిప్రసాద్ రాజు బుధవారం భాధ్యతలు స్వీకరించారు.పత్తికొండ ఆర్డీఒ కార్యాలయంలో విధులు చేపడుతున్న ఆయన జిల్లా అధికారులు ఆదేశాల మేరకు దేవనకొండకు రావడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండల ప్రజలు,రైతులు తమకు అవసరమైన పనులకు మధ్య దళారులను ఆశ్రయించకుండా తహశీల్దార్ కార్యాలయంలో తమ సిబ్బందిని సంప్రదించాలని సూచించారు.అలాగే మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలనుప్పటికప్పుడు పరిష్కరించాలని తమ సిబ్బందికి ఆదేశించారు.

## సబ్సిడీ రుణాల గడువు పెంపు

**ఉయ్యాలవాడ, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం వివిధ కార్పోరేషన్ల కింద అందించే సబ్సిడీ రుణాల దరఖాస్తు గడువును ఫిబ్రవరి 15వ తేదీ వరకు పెంచినట్లు ఎంపీడీవో ఉమామహేశ్వరరావు తెలిపారు. దరఖాస్తు దారుల విన్నపం మేరకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని అన్నారు. మేరకు తమకు ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు అందాయని అన్నారు. అర్హత, ఆసక్తి ఉండి ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకోని వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

# దేశ – రాష్ట్ర అభివృద్ధి ప్రధాని మోడీతోనే సాధ్యం

- వైసీపీకీ భారీ షాక్
- కృష్ణాపురంలో వైసీపీ నుంచి బీజేపీలోకి చేరిక
- రాష్ట్ర అభివృద్ధికీ కేంద్రం భారీగా నిధులు
- కృష్ణాపురాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా
- బీజేపీ జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు


అభిరుచి మధుకు స్వాగతం పలుకుతున్న బీజేపీ శ్రేణులు

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** దేశ, రాష్ట్ర అభివృద్ధి ప్రధాని మోడీతోనే సాధ్యమని నంద్యాల జిల్లా బీజేపీ అధ్యక్షులు అభిరుచి మధు అన్నారు. నంద్యాల నియోజకవర్గం గోస్పాడు మండలం ఎం.కృష్ణాపురం గ్రామంలో వైసీపీకి భారీ షాక్ తగిలింది. గ్రామానికి చెందిన వైసీపీ శ్రేణులు పెద్ద ఎత్తున అభిరుచి మధు సమక్షంలో బీజేపీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి ఆయన సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో అభిరుచి మధు మాట్లాడుతూ ప్రపంచ దేశాలు భారతదేశం వైపు చూస్తున్నాయన్నారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం భారీగా నిధులను అందిస్తుందన్నారు. కృష్ణాపురం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం ఎంతో తోడ్పాటును అందిస్తుందన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే బీజేపీ లక్ష్యమన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల కోసం కేంద్ర ప్రభుత్వం ఎన్నో పథకాలను అందిస్తుందన్నారు. తాజాగా ఢిల్లీ ఎన్నికల ఫలితాలే ఇందుకు నిదర్శనమన్నారు. ఆర్యవైశ్య మహిళకు ముఖ్యమంత్రి పదవిని ఇవ్వడం బీజేపీకే సాధ్యమన్నారు. బీజేపీలో ప్రతి ఒక్కరిని కుటుంబ సభ్యులుగా భావిస్తారన్నారు. పార్టీ కోసం కష్టపడ్డ వారికి పదవులు వస్తాయన్నారు. నంద్యాల జిల్లాలో బీజేపీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. బీజేపీలో కష్టపడే వారికి పదవులు దక్కుతాయనేందుకు తానే ఒక ఉదాహరణ అన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందరేశ్వరీ ఆదేశాల మేరకు పార్టీ కోసం కష్టపడ్డ తనను కార్యకర్త నుంచి అధ్యక్ష బాధ్యతలు అప్పగించారన్నారు. బీజేపీ పెద్దలతో మాట్లాడి కృష్ణాపురం అభివృద్ధికి పాటు పడతానన్నారు. గ్రామాల అభివృద్ధికి ప్రణాళిక బద్దంగా ముందుకు వెళ్తామన్నారు. త్వరలోనే నంద్యాల నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించనున్నట్లు వెల్లడించారు. వైసీపీ నుంచి పెద్ద ఎత్తున చేరికలు ఉంటాయన్నారు. గోస్పాడు మండల అధ్యక్షులు మధుగోపాల్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో శివరామిరెడ్డి, ఇంద్రసేనారెడ్డి, పెద్ద ఆచారి, చెన్నకేశవ ఆచారి, శంకర్‌రెడ్డి, మల్లు శంకర్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, నరసింహారెడ్డి, శ్రీనివాసరె డ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, కన్నయ్య. ఈశ్వరయ్య, లక్ష్మీకాంతరెడ్డి, హుసేన్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, అమరేశ్వరరెడ్డి, రామకృష్ణారెడ్డి, గోపాల్ ఆచారి, సుబ్రమణ్యం ఆచారిలు బీజేపీలో చేరారు. అంతకు ముందు ఆయనకు ఘన స్వాగతం లభించింది. గ్రామంలోని మహిళలు ఆయన వద్దకు వచ్చి సమస్యలను విన్నవించుకున్నారు. అధికారులతో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చల్లా మధు, కశెట్టి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణకు కృషి

**–ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా**


సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆధ్వర్యంలో నంద్యాల సబ్ డివిజన్‌కు సంబంధించి నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. బుధవారం నంద్యాల బొమ్మలసత్రంలోని పోలీస్ కార్యాలయంలో నేర సమీక్షపై సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో నేర నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై ఎస్పీ వివరించారు. పోలీస్ స్టేషన్ల వారీగా పెండింగ్ కేసులు, వాటి స్థితిగతులు, కేసుల దర్యాప్తుపై ఆరా తీసి ఫైళ్ళను పరిశీలించారు. ఎప్పటి కప్పుడు మారుతున్న చట్టాలకు అనుగుణంగా అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని ప్రతి పోలీస్ బాధ్యత యుతంగా వ్యవహరించి పూర్తిస్థాయిలో విచారణ దర్యాప్తు చేసి ఖచ్చితమైన ఆధారాలతో కోర్టుకు సమర్పించి బాధితులకు న్యాయం చేయాలని అన్నారు. మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలపై సత్వరమే స్పందించి చర్యలు తీసుకోవాలని అన్నారు. పాఠశాలలు, కళాశాలలు, హాస్టళ్లల్లో విద్యార్థులకు ప్రస్తుతం సమాజంలో జరిగే నేరాలపై అవగాహణ కల్పించాలని అన్నారు. పోక్స్ కేసులలో నింధితులపై నిఘా ఉంచి అవసరమైతే రౌడీషీట్ ఓపెన్ చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రహదారి ప్రమాదాల నివారణకు హెచ్చరిక బోర్డులు, క్యాట్ ఐస్, రోగ్గ బార్డర్‌లైన్స్ ఏర్పాటు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. విజిబుల్ పోలీసింగ్ పెంచి బీట్స్ రీ ఆర్గనైజేషన్ చేసి పట్టణ మారుమూల ప్రాంతాలకు గస్తీ తిరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. నేరాలు జరిగే ప్రాంతాలను గుర్తించి సీసీ కెమోరాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల ఎస్‌డీపీవో మందా జావళి అల్ఫోన్స్, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్‌బాబు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# శ్రీజంబులాపరమేశ్వరీ దేవిని దర్శించుకున్న ఎన్ఎండి ఫయాజ్



**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని బైటిపేటలో వెలసిన శ్రీజంబులాపరమేశ్వరీ దేవి అమ్మ వారి బోనాల పండుగ మహోత్సవంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర టీడీపీ యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఫయాజ్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లా డుతూ బోనాలు పండుగ జరుపు కోవడం చాలా సంతోషంగా ఉందని నంద్యాల నలుమూలల నుంచి ప్రజలు భక్తిశ్రద్ధలతో బోనాలు తీసుకుని వచ్చి అమ్మవారికి సమర్పించారని తెలిపారు. ఇంత ఆహ్లాదకరంగా బోనాల పండుగ జరగడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈకార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి జిల్లెల్ల శ్రీరాములు, అశోక్, కాంట్రాక్టర్ రవి, మల్లికార్జున, హరి,కిరణ్, తదితరులు పాల్గొన్నారు. శ్రీజంబులా పరమేశ్వరీ తిరునాళ్ళ సందర్భంగా బాలభవన్ చిన్నారులు వేసిన అమ్మవారి నృత్యం అందరినీ ఆకట్టుకుంది.

# రాష్ట్ర స్థాయి కరాటే పోటీలకు ఎంపికైన క్రీడాకారులను అభినందించిన ఎమ్మెల్యే



**కల్లూరు,మేజర్ న్యూస్ :** విజయవాడ చేనుపతి రామకోటయ్య స్టేడియంలో ఈ నెల 9వ తేదీన జరిగిన సెలక్షన్‌లలో రాష్ట్ర స్థాయి కరాటే పోటీలకు ఎంపికైన కల్లూరుకు చెందిన క్రీడాకారులను బుధవారం పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి అభినందించారు. మాధవనగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులు హరిక,సంజు, నిజా ముద్దీన్,వరుణ్,దీక్షిత,ధనుష్,హవిలాష్,కరాటే మాస్టర్ గౌస్ భాష,అబ్దుల్ మునాఫ్‌లు ఎమ్మెల్యే గౌరు చరితను కలవడం జరిగింది. రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ డి రామాంజనేయులు,ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు యస్ ఫిరోజ్,దొడ్డిపాడు భాషలు పాల్గొన్నారు.

# బయో మెడికల్ వైద్య పరికరాలపై అవగాహన

**– సూపరింటెండెంట్ డా.కె వెంకటేశ్వర్లు**


మాట్లాడుతున్న సూపరింటెండెంట్

**కర్నూలు క్రైం,మేజర్ న్యూస్ :** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ధన్వంతరి హాల్‌లో సైరిక్స్ హెల్త్ కేర్ బయో మెడికల్ వైద్య పరికరాలపై క్రిటికల్ కేర్ ఎక్విప్‌మెంట్స్‌పై బుధవారం నర్సింగ్ సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించినట్లు సూపరింటెండెంట్ డా.కె వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ యూజర్ ట్రైనింగ్ సెక్షన్‌లో భాగంగా డిఫిబ్లెటర్ మరియు బిపి,ఇసిజి, మానిటర్స్‌లకు ఆసుపత్రిలో ఉండే నర్సింగ్ సిబ్బందికి బయో మెడికల్ ఎక్విప్‌మెంట్‌పై పేషంట్స్‌కు ఏ విధంగా కనెక్ట్ చేయాలి వారికి అవగాహన ఉండేందుకు సైరిక్స్ సిబ్బందితో అవేర్‌నెస్ ప్రోగ్రాం చేయడం జరిగిందన్నారు. ఆసుపత్రిలో ఉండే బయో మెడికల్ పరికరాల యొక్క రికార్డులను ప్రాపర్‌గా మెయింటైన్ చేయాలని నర్సింగ్ సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిఎస్ఆర్ఎంఓ డా వెంకటేశ్వరరావు,అడ్మినిస్ట్రేటర్ సింధు సుబ్రమణ్యం,ఆసుప్రతి అడ్మినిస్ట్రేటర్స్ డి శివబాల నగాంజన్,నర్సింగ్ సూపరింటెండెంట్ సావిత్రి భాయి,బయో మెడికల్ ఇంజనీర్ ఉమేష్,సైరిక్స్ హెల్త్ కేర్ సిబ్బంది విజయ్‌కుమార్,ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# వేణుగోపాల స్వామి ఆశ్రమంలో మాఘమాస పూజలు


దీపా పారాయణం చేస్తున్న భక్తులు

**ఉయ్యాలవాడ, మేజర్‌న్యూస్ :** కుందూనది తీరాన వెలసిన శ్రీ వేణుగోపాల స్వామి ఆశ్ర మంలో స్వామివారికి, అవదూత సుబ్బారెడ్డి స్వాములకు మాఘ పౌర్ణమి సందర్భంగా బుధవారం పంచామృతా భిషేకాలు, ప్రత్యేక అలంకరణ నిర్వహించా రు. ఈ సంద ర్భంగా సామూహిక భగవద్గీత పారాయణం ఏర్పాటు చేశారు.

**16వ తేదీన సుబ్బమ్మ అవ్వ ఆరాధన:** అవదూత బొమ్మన వెంకటసుబ్బారెడ్డి స్వామివారి ఏకలవ్య శిష్యురాలు దాసరి సుబ్బమ్మ గారు గత ఏడాది ఫిబ్రవరి 16న శివక్యైం పొందారు. ఈ సందర్భంగా సంస్కరణ కార్యక్రమాన్ని ఆదివారం 16వ తేదీన నిర్వహిస్తున్నట్లు ఆశ్రమ నిర్వాహకులు మహానందిస్వామి, ఎరుకలయ్య స్వామి, నాగేష్ స్వామి తెలిపారు. భక్తులు పాల్గొనాలని వారు కోరారు.

# రీసర్వేను ఆకస్మీకంగా ఆర్డీఓ భారత్ నాయక్ తనిఖీ

**పత్తికొండ, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని జూటూరు గ్రామంలో పైలెట్ రీసర్వే జరుగుతున్న సందర్భంగా బుధవారం ఆర్డీఓ భారత్ నాయక్ ఆకీస్మకంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ సర్వేను పకడ్బందీగా చేయాలన్నారు. రైతులకు ఏటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సర్వే చేయాలని సిబ్బందికి తెలియజేశారు.



# కన్నుల పండుగలా ఈశ్వరునికి పూజలు

**:– ఓం నమఃశివాయ..పంచాక్షరీ మంత్రాలతో మారుమోగిన ఆలయాలు**


పూజలందుకుంటున్న శివుడు

**కర్నూలు టౌన్,మేజర్ న్యూస్ :** కుర్నూలులో ఆయా కాలనీల్లో వెలసిన శివాలయాల్లో వేద పండితులు మంత్రాలతో ఈశ్వరు డికి పూజలను కన్నుల పండుగలా నిర్వహించారు. ఈ మాఘమాసం శుక్ల పక్షమి పౌర్ణమిని పురస్కరిం చుకుని ఓం నమఃశివాయ.. శివాయనమః.. శివుని పంచాక్షరి మంత్రాన్ని భక్తు పఠిస్తూ భక్తిభావాలను వెల్లడించారు. బుధవారం వేకువజాము నుండి కోటవీధిలోని నాగ000,బళ్లారి చౌరస్తాలో ఉన్న వీరాంజనేయ స్వామి దేవాలయంతో పాటు ఇతర ఆలాయల్లో ఈశ్వరునికి పంచామృతాభికం తదితర పూజలు పురోహితులు చేశారు. స్వామి వారిని వివిధ రకాల పూలతో అలంకరణ చేసి శివాలయాల్లో భజనలు చేశారు. విచ్చేసిన భక్తులకు అన్నదాన వసతి కల్పించారు. మహిళలు రావచెట్టు కింద దీపారాధనలు చేశారు.

సూర్య

గురువారం | 13 ఫిబ్రవరి 2025

# ఎన్నారై గౌరు రామకృష్ణారెడ్డి ఔదార్యం..

**ఓబులపల్లి పాఠశాలకు కంప్యూటర్ బహుకరణ**



కంప్యూటర్ లు అందచేస్తున్న దృశ్యం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ మండలం ఓబులంపల్లి గ్రామానికి చెందిన గౌరు రామకృష్ణారెడ్డి తన ఔనత్యాన్ని చాటుకున్నారు. గౌరు రామకృష్ణారెడ్డి గత కొన్ని సంవత్సరాలుగా అమెరికాలో ఉంటున్నారు. విదేశాల్లో ఉన్న సొంత గ్రామం పై మమకారంతో గ్రామాభివృద్ధి కోసం పాటుపడుతున్నారు. ఇటీవలే గౌరు రామకృష్ణారెడ్డి తన స్వగ్రామమైన ఓబులంపల్లి గ్రామానికి వచ్చారు. ఓబుళంపల్లె గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ ఉపాధ్యాయులు స్కూల్లో విద్యార్థులకు కంప్యూటర్ శిక్షణ ఇవ్వడానికి కంప్యూటర్ కావాలని గౌరు రామక్రిష్ణారెడ్డిని అడిగారు. వెంటనే స్పందించిన గౌరు రామకృష్ణారెడ్డి కంప్యూటర్ ఇస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం జిల్లా పరిషత్ హైస్కూల్‌కు కంప్యూటర్‌ని గౌరు రామక్రిష్ణా రెడ్డిగౌరు వెంకట రామిరెడ్డి ప్రధానోపాధ్యాయునికి అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు గౌరు రామకృష్ణారెడ్డి మరియు గౌరు వెంకటరామిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గౌరు రామకృష్ణారెడ్డి మేజర్ న్యూస్‌తో మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. గ్రామ అభివృద్దే తన ధ్యేయమన్నారు.

## వలసలు వెళ్లే కూలీలు ప్రత్యేక శ్రద్ధలు తీసుకోవాలి

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** స్వంత గ్రామాల నుంచి ఇతర ప్రాంతాలకు బతుకు తెరువు కోసం వెళ్లే వలస కూలీలు తమ ఇండ్ల దగ్గర ప్రత్యేక శ్రద్దలు తీసుకోవాలని గోనెగండ్ల సీఐ గంగాధర్ కోరారు. ఆయన బుధవారం మాట్లాడుతూ బతుకు తెరువు కోసం వెళ్లే కూలీలు కొన్ని ప్రత్యేక శ్రద్దలు తీసుకుంటే ఎంతో మంచిదని ఆయన తెలిపారు. వలసలు వెళ్లే వారి ఇండ్లలో విలువైన వసువులు, డబ్బులు, బంగారం నగలు ఉంచుకోరాదని, అలా కాకుండా ధాన్యం, ఇతర విలువైన వస్తువులు ఉన్నట్లయితే ఇంటికి తాళం వేసి వెళ్లకుండా ఇంటి దగ్గర ఒకరిని కాపలాగా ఉంచాలని సూచించారు. చాలా రోజులు వలస వెలితే ఇంట్లో సీసీ కెమరా లేదా అలారంను ఏర్పాటు చేసుకుంటే మంచిదన్నారు. గ్రామాంలోకి ఎవరైన కొత్త వ్యక్తులు అన సమానాస్పదంగా తిరుగుతున్నట్లయితే వెంటనే స్థానిక పోలీసులకు పిర్యాదు చేయాలన్నారు.



మాట్లాడుతున్న సీఐ గంగాధర్

## ప్రభుత్వ గిరిజన పాఠశాలలో విద్యార్థులకు అన్నదానం



విద్యార్థులకు అన్నదానం చేస్తున్న దృశ్యం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** మండలంలోని అహోబిలం ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో బుధవారం విద్యార్థులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. దేవస్థానం ప్రధానా ర్చకులు కీడాంబి వేణుగోపాలన్ స్వామి కుమారుడు కీడాంబి మధుసూధన్ స్వామి వివాహ వార్షికోత్సవం, స్వర్గీయ అర్చకులు కృష్ణమాచారి వర్ధంతి సందర్భంగా సుమారు రెండు వందల మంది విద్యార్థిని, విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్యాలు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళలు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి

**పాణ్యం, మేజర్ న్యూస్:** మహిళలు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని శాంతిరాం హాస్పిటల్ మానసిక వైద్య విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సింధుజ ఓంకారం పేర్కొన్నారు. కళాశాలలో బుధవారం మహిళా సాధికార సెల్ ఆధ్వర్యంలో బావోద్వేగా బుద్ధి మీ కలలను నిజం చేసుకోవడం అనే అంశంపై విధ్యార్థినిలకు మహిళా అధ్యాపకులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థినీలు బావోద్వేగాలను నియంత్రించడం ద్వారా మానసిక అభివృద్ది చెందుతారు. అన్నారు. మహిళలు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలన్నారు. మంచి నిర్ణయం తీసుకోవాలన్నారు. తొందరపడి మానసికంగా కుంగిపోరాదన్నారు. మానసిక ధైర్యం కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జేఎన్టీయూఏ మహిళా సాధికార సెల్‌డైరెక్టర్ డాక్టర్ చైత్ర, కళాశాల డైరెక్టర్ డాక్టర్ అశోక్, ప్రిన్సిపాల్ డాక్టర్ జయచంద్ర ప్రసాద్, మహిళా సాధికార సెల్ కోఆర్డినేటర్ హరిత, అధ్యాపకులు, విధ్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న డాక్టర్ సింధుజ ఓంకారం

## కుల ధృవీకరణ రాబడి పత్రం మంజూరులో జాప్యం చేస్తున్న ఆపరేటర్లు..?

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండల తహశీల్దారు కార్యాలయంలో కుల ధృవీకరణ.రాబడిపత్రం మంజూరు చేయడంలో ఆపరేటర్లు జాప్యం చేస్తున్నారనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. అలాగే కార్యాలయంలో ముగ్గురు ఆపరేటర్లు ఉన్నప్పటికీ వారు విధులు సక్రమంగా నిర్వహించడం లేదని తమకు ఏవేవో కుంటి సాకులు చెప్పి వారం రోజుల అయిన తర్వాత వచ్చిమీ యొక్క సర్టిఫికెట్ తీసుకేళ్ళండి అంటున్నారే తప్పా తమకు కుల ధృవీకరణ పత్రాలు తమకు ఇవ్వడం లేదని పలువురు భాదితులు ఆవేదన వ్యక్తం పరస్తున్నారు. అంతేకాకుండా కుల.రాబడి పత్రాల కోసం ఓ విఆర్‌ఏ లబ్ధిదారులు నుంచి మామూళ్లు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అలాగే వివిధ గ్రామాల నుంచి అధిక వ్యయ ప్రయాసాల కోర్చి తాము మండల తాహశీల్దారు కార్యాలయానికి వస్తే అక్కడ పనులు జరగడం లేదని వారు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి కుల.రాబడి ధృవీకరణ పత్రాలు వెంటనే మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు. విద్యార్థులు.నిరుద్యోగ యువత కోరుతున్నారు.

# జేఈఈ మెయిన్స్ సెషన్-1లో రావూస్ కళాశాల విద్యార్థుల అద్భుత ప్రతిభ

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ :** బుధవారం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ప్రకటించిన జేఈఈ మెయిన్స్ సెషన్-1 ఫలితాలలో రావూస్ కళాశాల విద్యార్థులు అద్భుతమైన పర్సంటేల్ సాధించినట్లు కళాశాల చైర్మన్ ఏఎంవి అప్పారావు మరియు డైరెక్టర్ మోనిచంద్ర తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ మాట్లాడుతూ గత 34 సంవత్సరాలుగా ఫలితాలు ఏవైనా ర్యాంకులు సాధించడం రావూస్ విద్యార్థులకు వెన్నతో పెట్టిన విద్య అని తెలియజేశారు. ఇంతటి ఫలితాలు సాధించడానికి కారణమైన జాతీయ స్థాయి అధ్యాపక బృందానికి, తల్లిదండ్రులకు మరియు విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. బి పూర్ణేష్ రావు 98.059 పర్సంటేల్ కేఎస్ సహర్ష 97.757, జి శ్రావ్యా-96.411, ఎస్ సభ, 95.067, బి. తౌఫిక్ హుస్సేన్: 93 .032, వి. వెంకట హరీష్, 91.322., జి గురునాథ్ రెడ్డి: 89.534, పి శశాంక్ కుమార్ రెడ్డి: 89.481, ఓమర్ షాకిబ్ 87.761 పర్సంటేల్‌తో రావుస్ విజయ పరంపర కొనసాగించారని డైరెక్టర్ ఏ మోహన్ చంద్ర తెలిపారు. విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జాతీయ స్థాయి మెటీరియల్ అయినా సింగేజి కరికులమును బోధించడం జరుగుతుందని తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపల్,జెఈఈ అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# శివనామ స్మరణతో మారుమ్రోగిన శివాలయం

**గడివేముల,మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన గడివేములలోనిశ్రీరామలింగేశ్వర స్వామి శివాలయం నందు బుధవారం నాడు శివ స్వాముల ఆధ్వర్యంలో శివనామ స్మరణతో మార్మోగింది. మాఘ మాస పౌర్ణమి సందర్భంగా గడివేములలోని శివదీక్ష కొనసాగిస్తున్న శివ స్వాములు గడివేముల లోని శ్రీ రామలింగేశ్వర స్వామి శివాలయం నందు ఉదయం శివునికి ప్రత్యేక అభిషేకాల , పూజలు నిర్వహించి హర హర మహాదేవ అంటూ శివనామస్మరణంతో పరమశివుని ఆరాధించారు. అనంతరం ఉదయం పది గంటల సమయమున ఆలయ పురోహితులు బ్రహ్మయ్య ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్ఛారణతో శివ స్వాములు పాపారాయుడు, నాగేంద్ర, రేవూరి సాయి, కురువ కృష్ణుని దంపతులచే ఘనంగా హెూమాలు నిర్వహించారు. గ్రామంలోని ప్రజలు ప్రశాంతంగా ఉండాలని వర్షాలు సరైన సమయానికి కురిసి రైతులు పంటలతో ఆనందంగా ఉండాలని ఆయురారోగ్యాలతో విరాజిల్లాలని బోలా శంకరుడు అనుగ్రహించాలని ఈ శివ స్వాములు ఆ శ్రీశైలం బ్రమరాంబిక మల్లికార్జునులను భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. ఆది దేవుడైన పరమేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన తరువాత మధ్యాహ్నం కార్యక్రమానికి విచ్చేసిన గ్రామ ప్రజలకు, భక్తాదులకు, అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం ఆరు గంటల నుంచి 8 గంటల వరకు మండలంలోని శివ స్వాములతో చెన్నకేశవ దేవాలయం దగ్గర శివునికి మెట్ల పూజకార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శివ స్వాములు హరహర మహాదేవ అంటూ శివనామస్మరణం చేస్తూ భజనతో కూడిన భక్తి గీతాలు ఆలపించారు. తదనంతరం కార్యక్రమానికి వచ్చిన భక్తులకు శివ స్వాములకు నిత్యం ఆది దేవుడిని పూజించడం వల్ల మనసుకు శాంతి లభించడంతోపాటు గ్రహదోషం నుండి శని దోషం వైదలిగి రక్షణ లభిస్తుందని శివాలయం ప్రధాన అర్చకులు బ్రహ్మయ్య ప్రబోధించారు. ఈ కార్యక్రమంలో శివ స్వాములు మల్లికార్జున, అమర్నాథ్ రెడ్డి, యశ్వంత్ రెడ్డి, శ్రీధర్ బాబు, కేశవరావు, చిన్నరాజు ,తిరుపాలు, రామసుబ్బయ్య ,చంద్ర ,చాకలి ఆంజనేయులు ,తదితర శివ స్వాములు ,గడివేముల గ్రామ ప్రజలు ,భక్తులు, అధిక సంఖ్యలో పాల్గొని శివ స్వాములు నెల కల్పిన కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించారు.



# బిసిలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలి

**– జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మురళీకృష్ణ**

**కర్నూలు క్రైం,మేజర్ న్యూస్ :** ఎన్నికల ముందు బిసిలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు,కోడుమూరు మాజీ ఎమ్మెల్యే, టిటిడి బోర్డు మాజీ సభ్యులు పి మురళీకృష్ణ కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం గెలిచి 6నెలలు గడిచినా 143బిసి కులాలు ఉన్నాయని ఏ ఒక్క కులానికి న్యాయం జరగలేదని బిసిలకు అన్యాయమే జరిగిందన్నారు. బిసిలకు రాజకీయ ప్రాధాన్యత నామినేట్ పదవులలో 34శాతం రిజర్వేషన్, చట్టసభలకు బిసిలకు 33శాతం రిజర్వేషన్ కోసం తీర్మాణం చేసి కేంద్రానికి పంపుతామన్నారన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు కూటమి ప్రభుత్వం అమలు చేయాలని లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడి నిరసన చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఓబిసి డిపార్ట్‌మెంట్ చైర్మన్ డివి సాంబశివుడు,ఎస్‌సి సెల్ జిల్లా చైర్మన్ ఎన్‌సి బజారన్న,మైనార్టీ డిపార్ట్‌మెంట్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా తదితరులున్నారు.




మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ

## లక్ష్యంతో చదివితే-బంగారు భవిష్యత్తుకు పునాది

**– కోసిగిలో జిల్లా యస్‌పి పర్యటన – పోలీస్‌స్టేషన్ తనిఖీ**



సమావేశంలో మాట్లాడుతున్న యస్‌పి

**కోసిగి మేజర్ న్యూస్:** ప్రతి విద్యార్థి ఒక లక్ష్యంతో చదువుకొని ఉన్నతమైన శిఖరాలకు ఎదగాలంటే పట్టుదలతో చదువాలని అప్పుడే బంగారు భవిష్యత్తుకు పునాదులు పడుతాయని జిల్లా యస్‌పి రవీంద్రనాథ్ పటేల్, రిటైర్డ్ ఐజి ఎక్బాల్ అన్నారు. బుధవారం కోసిగిలో జిల్లా యస్‌పి రవీంద్రనాథ్‌పటేల్, రిటైర్డ్ ఐజి ఎక్బాల్ పర్యటించడం జరిగింది. ఇంటిగ్రేటెడ్ హాస్టల్‌ను పరిశీ లించి అక్కడి పరిసరాలను పరిశుభ్రంగా ఉండే విధంగా ఏదైనా చెడు అలవాట్లకు ఇంటిగ్రేటెడ్ హాస్టల్ ముందు చేపడితే పోలీసులు కఠినచర్యలు తీసుకోవాలని యస్‌పి పోలీసుల కు ఆదేశించారు. అలాగే బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. విద్యా ర్థులు తమ బంగారు భవిష్యత్తుకు పునాది 10వ తరగతేనని అన్నారు. ఇక్కడ ఒక లక్ష్యంతో చదువుకొని మంచి మార్కులతో ఉన్నతమైన స్థానంలో ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరు కష్టపడి-ఇష్టపడి చదివితే తల్లిదండ్రులకు, గ్రామానికి మంచిపేరు వస్తుందన్నారు. అలాగే కోసిగి పోలీస్‌స్టేషన్‌ను పరిశీలించారు. పోలీస్‌స్టేషన్‌లో ఉన్న రికార్డులను పరిశీలించడం జరిగింది. ఈకార్యక్రమంలో డియస్‌పి ఉపేంద్రబాబు, సిఐ మంజునాథ్, యస్ఐ చంద్రమోహన్, మాజీ వైస్ఎంపిపి ఉస్మాన్, పంచాయితీ కార్యదర్శి తిరుమలేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

### ఉపాధి హామీ పనులను ఎంపిడిఓ తనిఖీ

**ఓర్వకల్లు,మేజర్ న్యూస్ :** మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా నన్నూరు,పూడిచెర్ల గ్రామాలలో జరుగుతున్న పనులను ఎంపిడిఓ శ్రీనివాసులు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉపాధి హామీ పనుల ద్వారా చేపట్టబడిన అస్థిరమైన కందకాల పనులను,ఉపాధి పనికి హాజరైన కూలీల మస్టర్లను తనిఖీ చేసి పరిశీలించి కనీస వేతనం వచ్చే విధంగా పనులు చేపట్టాలని,ఉపాధి హామీ కింద గ్రామీణ యొక్క గ్రామ పంచాయతీకి మంజూరైన పనులను చేపట్టి పనిదినాలను పూర్తి చేయాలని తెలిపారు. ఏపిఓ కుమార్, సాయినాథ్,ఫీల్డ్ అసిస్టెం ట్,మేటీలు,ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే బీవీ చొరవతో మంచినీటి బోరు ఏర్పాటు

**40 లక్షలతో సీసీ రోడ్డు మంజూరు**

**9వ వార్డు టీడీపి ఇంచార్జి కటారి రాజేంద్ర**

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణం లోని 9వ వార్డులో నీటి సమస్య గురించి ఎమ్మెల్యే బీవీ. జయనాగేశ్వరరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా అయన చొరవతో వెంటనే మంచినీటి బోరు ఏర్పాటు చేయడం జరిగిందని 9వ వార్డు టీడీపి ఇంచార్జి కటారి రాజేంద్ర పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి అంటే ఎమ్మిగనూరులో గుర్తు వచ్చేది బీవీ కుటుంబం అన్నారు. తమ వార్డులో పెద్ద కామేలా నుంచి ఆర్సీఎం చర్చి వరకు రూ. 40 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణానికి మంజూరు అయిందని తెలిపారు. దీంతో వార్డు



వార్డు ప్రజలతో కలిసి మాట్లాడుతున్న కటారి

ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. వార్డుల్లో అభివృద్ధి జరగాలంటే ఒక బీవీ కుటుంబానికే సాధ్యం అవుతుంది అన్నారు. గత ఐదేళ్ల నుండి జరగని అభివృద్ధి పనులు కూటమి ప్రభుత్వం వచ్చాక జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఓర్వలేక పోతున్నారని మండిపడ్డారు. కొందరైతే ఎక్కడెక్కడ రోడ్డు నిర్మాణం పనులు మంజూరు అయ్యాయో తెలుసుకొని, అక్కడకు వెళ్లి ధర్నా చేసి తాము ధర్నా చేసినందుకు రోడ్డు వేశారని గొప్పలు చెప్పుకోవడం మంచి పద్ధతి కాదు. గత ఐదేళ్లు ఎమ్మిగనూరు పట్టణంలో జరగని అభివృద్ధి గురించి మాట్లాడలేదుగానీ, కూటమి ప్రభుత్వంలో 5 ఏళ్ల తర్వాత జరుగుతున్న అభివృద్ధి గురించి విమర్శలు చేయడం సరికాదు. ప్రతి వార్డును సుందరంగా తయారు చేయడమే బీవీ కుటుంబం లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీం,రఘు. అనిల్ కుమార్, బడే సాబ్, కళ్యాణ్, జాన్, మూర్తి, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# పొలం పిలుస్తుందితో రైతులకు మంచి లాభదాయకం..ఏవో



**పాములపాడు, మేజర్ న్యూస్ :** పొలం పిలుస్తుంది కార్యక్రమం ద్వారా రైతులకు ఎంతో లాభదాయకం అని మండల వ్యవసాయ అధికారి పనిశ్వర్ రెడ్డి, జిల్లా వనరుల కేంద్రం అధికారి హేమలత లు అన్నారు బుధవారం మండల పరిధిలోని వేంపెంట, బానకచర్ల గ్రామాలలో పొల ం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మినుములో కండపు ఈగ నివారణకు దుక్కిలో 10 కేజీలు కార్బో ఫిరాన్ గుళికలు వేయాలని సూచించారు. అనంతరం రైతులు వారి దృష్టికి తెచ్చిన సమస్యలకు సలహాలు సూచనలు ఇచ్చారు. సిబ్బంది దుర్గాచరణ్ శ్రీవాణి గాయత్రి శంషాద్ బేగం పాల్గొన్నారు.

# సమిష్టి కృషితో స్వచ్ఛత దివాస్ : ఎంపీడీవో

**చాగలమర్రి ,మేజర్ న్యూస్ :** నేడు చాగలమర్రి మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపీడీవో మరియు ఈఓపిఆర్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన స్వచ్ఛత దివా ఓస్ ప్రతి మాసంలో మూడవ శనివారం నిర్వహించే కార్యక్రమం మరియు చెత్త నుండి సంపద కేంద్రాల పనితీరుపై పంచాయతీ కార్యదర్శులు మరియు ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు సమీక్ష సమావేశం నిర్వహించడమైనది ఈనెల 15వ తారీకు లోపలమండలంలో ఉన్న 14 ఎస్ డబ్ల్యూపిసి షెడ్లను మైనర్ రిపేర్లు ఉన్నట్లయితే చేయించి వర్మి కంపోస్టు తయారీ పనులను చేపట్టాలని అలాగే ఫిబ్రవరి మాసంలో వచ్చే స్వచ్ఛత దివాస్ సోర్స్ అండ్ రిసోర్స్ దీనిపై ఎలాంటి కార్యాచరణ చేపట్టాలి అనే దానిపైన పంచాయతీరాజ్ కమిషనర్ ఆదేశాలను పంచాయతీ కార్యదర్శులకు ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు వివరించడమైనది. అలాగే ప్రతి గ్రామంలో మూడు కమ్యూనిటీ సోప్ పిట్స్ గుర్తించి నిర్మాణం చేపట్టేందుకు ప్రణాళికలు చేయవలసిందిగా కోరడమైనది ఈ కార్యక్రమంలో ఏ ఈ జగ్గయ్య, స్వచ్ఛభారత్ మండల్ కోఆర్డినేటర్ రాజ్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు, వెంకటేశ్వర్లు సబియా బేగం, ఆదినారాయణ, ఇంజనీరింగ్ అసిస్టెంట్ లో పాల్గొన్నారు.



# క్యాన్సర్ బాధితుడిని ఆదుకున్న ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి



సీఎం సహాయ నిధి చెక్ ను అందిస్తున్న ఎమ్మెల్యే

**సి.బెలగల్ మేజర్ న్యూస్ :** సి.బెలగల్ మండలం కంబదహాల్ గ్రామానికి చెందిన ఓజాం చంద్రశేఖరరెడ్డి కుటుంబాన్ని టిడిపి సీనియర్ నాయకుడు డి.విష్ణువర్ధన్ రెడ్డి కోడుమూరు శాసనసభ్యులు బొగ్గుల దస్తగిరి ఆదుకున్నారు. రాబడిన సమాచారం మేరకు కంబదహాల్ గ్రామానికి చెందిన ఓజం చంద్రశేఖర రెడ్డి కుమారుడు ఓజం భీమేశ్వర్ రెడ్డి గత కొన్ని సంవత్సరాలుగా బ్లడ్ క్యాన్సర్ బాధపడుతుండగా తమ దగ్గర ఉన్న డబ్బుతో వైద్యం చేయించినప్పటికీ క్యాన్సర్ నయం కాలేదు, వైద్యానికి డబ్బు లేక వైద్యం చేయించుకునే స్తోమత లేక రోజురోజుకి నశిస్తున్న కుమారుడిని చూసి ఆ కుటుంబం కుమిలిపోయేవారు. ఈసమాచారం తెలుసుకున్న ఆ గ్రామ ఎంపీటీసీ శోభ రాణి ఆమె తండ్రి సత్య రెడ్డిలు ఈ సమాచారాన్ని టిడిపి సీనియర్ నాయకుడు డి.విష్ణువర్ధన్‌రెడ్డి, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ల దృష్టికి బాలుడి సమాచారం తెలుపగా వెంటనే స్పందించిన బొగ్గుల దస్తగిరి వైద్య ఖర్చులకు సీఎం సహాయ నిధికి లెటర్ పంపగా సీఎం సహాయనిది నుండి బాదిత కుటుంబానికి 6లక్షల50వేల చెక్కును ఎమ్మెల్యే బాధిత చంద్రశేఖర రెడ్డి కుటుంబానికి బుధవారం అందించారు. బాధిత చంద్రశేఖర్ రెడ్డి తన కుమారుడి వైద్యం కోసం సహాయం చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, టీడీపీ సీనియర్ నాయకుడు డి విష్ణువర్ధన్ రెడ్డి కి, ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరిలకు రుణపడి ఉంటామని బావోద్వేగం తో తెలిపారు.

# ప్రతి మహిళ జీవనోపాధి ద్వారా ఆదాయం పెంచుకోవాలి



సర్టిఫికెట్లు అందజేస్తున్న దృశ్యం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ప్రతి మహిళ తాను తీసుకున్న రుణం నుండి జీవనోపాధి ఏర్పాటు చేసుకొని తద్వారా కుటుంబ ఆదాయం పెంచుకోవాలని జిల్లా డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్ రెడ్డి అన్నారు. ఆళ్లగడ్డ మండల మహిళా సమాఖ్య కార్యాలయం నందు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ వారి సహకారంతో ఏపీఎం విజయ గోపాల్ అధ్యక్షతన శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి నంద్యాల జిల్లా డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్ రెడ్డి, ఎల్ డి ఎం రవీంద్ర బాబు, స్కిల్ డెవలప్మెంట్ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, ఐపిఓ ప్రసాద్ హాజరై శిక్షణ పూర్తి చేసుకున్న 40 మంది మహిళా సంఘ సభ్యులకు ప్రశంసా పత్రాలు అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి మహిళ తాము తీసుకున్నటువంటి రుణం నుంచి ఏదో ఒక జీవనోపాధి ఏర్పాటు చేసుకొని తద్వారా కుటుంబ ఆదాయాన్ని పెంచుకొని పూర్తిగా పేదరికం నుండి బయటికి రావాలన్నారు. అంతేకాకుండా తీసుకున్నటువంటి రుణాలను 100% చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీపీఎం బాబు రావు, స్కిల్ డెవలప్మెంట్ ట్రైనర్స్, సీసీలు పాల్గొన్నారు.

# 15రోజుల్లో వైద్య మిత్ర సమస్యలు పరిష్కరించాలి

**కర్నూలు క్రైం,మేజర్ న్యూస్ :** ఏపి వైద్య మిత్ర ఎంప్లాయిస్ యూనియన్ బుధవారం ఎన్టిఆర్ వైద్య సేవలో 17సం॥లుగా పనిచేస్తున్న వైద్య మిత్ర టీం లీడర్లు మేనేజర్ ఉద్యోగ భద్రత మరి ఉద్యోగం యొక్క విధి విధానాల కోసం గతంలో సిఈఓగా పనిచేసిన లక్ష్మీషాకు వినతిపత్రం ఇవ్వగా పరిష్కారం కోసం ఎదురుచూస్తుంటే ఆయన ట్రాన్స్ఫర్ అయ్యారు. ఆయన స్థానంలో సిఈఓగా మంజూల రావడంతో ఆమెను కలిసి సమస్యలు వివరించడం జరిగిందన్నారు. పరిష్కారానికి 15రోజులు టైం ఇచ్చారని అంత వరకు నిరసనగా నల్ల బ్యాడ్జీలతో ఉద్యోగానికి వెళ్తామని దశలవారిగా అధికారులకు సమస్యలను వివరిస్తామని ఏపి వైద్య మిత్ర ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు తెలిపారు.



# గోనెగండ్లలో బాలుర హస్టల్ ను ఏర్పాటు చేయాలి

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన గోనెగండ్లలో ప్రభుత్వం బాలుర హస్టల్ను ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు సాయిఉదయ్ డిమాండ్ చేశారు. బుధవారం మోడల్ స్కూల్ ప్రాంగణం నందు ఎస్ఎఫ్ఎ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగం పట్ల తీసుకుంటున్న అనోలోచిత నిర్ణయాలను ఎప్పటికప్పుడు వ్యతిరేకిస్తు విద్యార్థులలో చైతన్యం నింపుతున్నామన్నారు. పేద విద్యార్థుల రక్షణ కోసం నిరంతరం పోరాటం చేస్తున్నామని ఆయన అన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం విద్యారంగానికి కషాయ రంగు పూసేందుకు ప్రయత్నిస్తుందని ఆరోపించారు. విద్యావ్యవస్థపై రాష్ట్ర హక్కులను హరించే విధంగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలు తీస కుంటుందని దీంతో పేదలకు విద్య అందని ద్రాక్షలా మరిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గోనెగండ్లలోని విద్యా వ్యవస్థలో అనేక సమస్యలు ఉన్నాయని ఆ సమస్యలను పరిష్కరిం చేందుకు పోరాటం చేస్తున్నట్లు తెలిపారు.

# చిట్యాలలో వైభవంగా ఉరుసు మహోత్సవాలు



**కృష్ణగిరి,మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని చిట్యాల గ్రామంలో శ్రీతాత లాలు స్వామి ఉరుసు మహోత్సవాలు వైభవంగా నిర్వహించారు. అంతకు ముందుగా మంగళవారం రాత్రి నిర్వమించిన గంధం కార్యక్రమానికి ఆ గ్రామస్తులతో పాటు భక్తాదులు పెద్ద ఎత్తున హాజరై కానుకలను అందజేశారు. బుధవారం శ్రీ తాతాయ్య, శ్రీలాలు స్వామిలను దర్శించుకొని మొక్కులను తీర్చుకున్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా బందోబస్తు నిర్వహించారు.

# అత్యుత్తమ పర్సెంటైల్ సాధించిన విద్యార్థులను అభినందించిన కళాశాల యాజమాన్యం



అత్యుత్తమ ప్రతిభ కనపర్చిన న్యూక్లియస్ కళాశాల విద్యార్థులు

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ :** బుధవారం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ప్రకటించిన జె ఈ ఈ మెయిన్స్ సెషన్ 1 ఫలితాల లో న్యూక్లియస్ కళాశాల విద్యార్థుల అత్యుత్తమ ప్రతిభ చాటారు. ఈ సందర్భంగా ఉత్తమ జేఈఈ ఫలితాలను సాధించిన విద్యార్థిని విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ ఎస్ మురళీధర్ రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ.. ఉత్తమ విద్య కోసం ఇక నుండి విద్యార్థుల తల్లిదండ్రులు వ్యయప్రయాసల కోర్చి దూర ప్రాంతాలకు వెళ్ళాల్సిన అవసరం లేదని నంద్యాల న్యూక్లియస్ అకాడమీ ద్వారా సీనియర్ నీట్ మరియు జె ఈ ఈ లకు ఫ్యాకల్టీ ని ఏర్పాటు చేసి ఉత్తమ శిక్షణను అందిస్తున్నామని విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కళాశాల డైరెక్టర్ ఎన్ వి వాసుదేవ రెడ్డి మాట్లాడతూ ప్రతి సంవత్సరం అత్యుత్తమ జాతీయ స్థాయి ర్యాంకులను సాధించడం న్యూక్లియస్ కు సంప్రదాయం గా మారిందని, భవిష్యత్తు లో న్యూక్లియస్ మరింత ఎక్కువ మంది ఐఐటియన్లను నంద్యాల నుండి తయారు చేస్తుందని తెలిపారు. కళాశాల సలహాదారులు ఎం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రతిభావంతులైన విద్యార్థులు దూరప్రాంతాలలో ఉన్న విద్యాసంస్థలలో అధిక ఫీజులు చెల్లించి చేరుతున్నారని, మన ప్రాంతంలో మిగిలిన కొద్దిమంది విద్యార్థులతోనే ఆశ్చర్య పోయే అత్యుత్తమ ఫలితాలను న్యూక్లియస్ కళాశాల లో సాధిస్తున్నామని , తల్లిదండ్రులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జె ఈ ఈ అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, అద్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# దొర్నిపాడు ఎస్ ఐ గా హనుమంతరెడ్డి

**దొర్నిపాడు, మేజర్ న్యూస్ :** దొర్నిపాడు ఎస్ఐగా జి.హనుమంతరెడ్డి బుధవారం బాధ్యతలు చేపట్టారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నంద్యాల జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్ నుంచి బదిలీ పై దొర్నిపాడు ఎస్ఐగా బాధ్యతలు చేపట్టినట్లు ఆయన తెలిపారు మండలంలో శాంతి భద్రతలకు భంగం కలిగించే వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు మట్కా, పేకాట బెల్టు షాపులవంటిఅసాంగీక కార్య కలాపాలకు పాల్పడితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని అయన అన్నారు ఏ ఎస్ ఐ రంగయ్య. హెడ్ కానిస్టేబుల్ లక్ష్మీనారాయణ పోలీసు లు అమిర్. పీరాహెూంగార్డ్‌వలి పాల్గొన్నారు.



# రేణుక ఎల్లమ్మ దేవతకు ఢమరుకం సమర్పించిన భక్తులు



రేణుకా ఎల్లమ్మ దేవతకు డమరుకం ను సమర్పిస్తున్న భక్తులు

**గోనెగండ్ల,మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన గోనెగండ్ల, పెద్దమరివీడు గ్రామాల మధ్య వెలసి రేణుకా ఎల్లమ్మ దేవతకు మాఘపౌర్ణమి పర్వదినంను పురస్కరించుకోని గోనెగండ్ల కు చెందిన ఫార్మసిస్టు కృష్ణక మార్ దంపతులు, అలాగే ప్రదీప్ దంపతులు డమరుకంను సమర్పించారు. మేళతాళాలతో గ్రామం నుంచి ఊరేగింపుగా వెళ్లి రేణుకా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి డమరుకంనను సమర్పించారు. ఈ సందర్భంగా కృష్ణకుమార్, ప్రదీప్న్ మాట్లాడుతూ గత ఐదేళ్లుగా ప్రతి ఏడాది గ్రామంలోని ప్రతి దేవాలయం కు డమరుకంను అందజేస్తున్నట్లు వారు తెలిపారు. ఉదయం సాయంత్రం దేవాలయాలలో డమరుకం శబ్దంతో హారతులు అందజేయడం వల్ల గ్రామానికి శాంతు కలుగుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీ సంఘం నాయకులు నాగేశ్వరరెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

సూర్య



## మహానంది క్షేత్రంలో వేలాల ద్వారా రూ.1.32 కోట్ల ఆదాయం



**మహానంది, మేజర్‌న్యూస్ :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన మహానందిలో పలు అంశాలకు ఈఓ నల్లకాల్వ శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన బహిరంగ వేలాలు, సీల్డ్ టెండర్లు నిర్వహించారు. బుధవారం నిర్వహించిన ఈ టెండర్లలో తలనీలాలు పోగు చేసుకునే హక్కు కొరకు హిందూపురం చెందిన రాజా బహిరంగ వేలం ద్వారా రూ.7.80 లక్షలకు దక్కించుకున్నారు. అలాగే సెల్ పాయింట్, సామాన్లు భద్రపరుచు లైసెన్స్ హక్కు కొరకు నంద్యాలకు చెందిన నాగేంద్ర సీల్డ్ టెండర్ ద్వారా రూ.21.96 లక్షలకు, నవగ్రహముల వద్ద దీపారాధన సామాగ్రి విక్రయించుకునే హక్కు కొరకు మహానందికి చెందిన నాగరాజు సీల్డ్ టెండర్ ద్వారా రూ.43 లక్షలకు, అభిషేక సామాగ్రి విక్రయించుకునే హక్కు కొరకు మహానందికి చెందిన మురళీకృష్ణ సీల్డ్ టెండర్ ద్వారా రూ.60,00,100కు దక్కించుకున్నట్లు తెలిపారు. ఉభయ టోల్‌గేట్‌ల హక్కుకు, భక్తుల పాదరక్షలు భద్రపరుచుకునే హక్కు, పచ్చి కొబ్బరి చిప్పలు పోగు చేసుకునే హక్కు, మరుగుదొడ్ల నిర్వహణ హక్కు కొరకు నిర్వహించిన వేలాలు వాయిదా పడినట్లు తెలిపారు. వేలాల ద్వారా మొత్తం రూ.1,32,76,100 ఆదాయం వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ మధు, తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి అదృశ్యం



**కర్నూలు క్రైం,మేజర్ న్యూస్ :** నగరంలోని రేడి యో స్టేషన్ వద్ద నివాసముంటున్న ఉప్పరి రాముడు అనే వ్యక్తి అదృశ్యమైన సంఘటన నాలుగో పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఈ నెల 10వ తేదీన ఇంటి వద్ద నుండి పాలప్యాకెట్ తెస్తానని వెళ్లిన వ్యక్తి ఇంతవరకు తిరిగి రాకపోవడంతో అతని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎవరికైనా ఈ వ్యక్తి కనబడితే నాలుగో పట్టణ పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు.

## చెత్త సంపద కేంద్రం సందర్శన

**కల్లూరు,మేజర్ న్యూస్ :** మండలంలోని పెద్దటేకూరు గ్రామ పంచాయతీ నందు డిపిఓ ఎల్ బాస్కర్,ఈఓపిఆర్‌డి నాగేష్‌లు చెత్త నుండి సందప కేంద్రం సందర్శించి తగిన సూచనలు,సలహాలు అందచేయడం జరిగింది. అలాగే ఓహెచ్‌ఎస్‌ఆర్ ట్యాంకులు కూడా సందర్శించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ సంజీవరావు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




గ్రామస్తులకు సూచనలిస్తున్న అధికారులు

# విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

- బాలికల పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్



మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** ఉపాధ్యాయుల శిక్షణతో తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులు చక్కగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ అన్నారు. ఎమ్మిగనూరు పట్టణంలోని బుధవారం స్థానిక ప్రభుత్వ బాలిక ఉన్నత పాఠశాలను ఆయన పరిశీలించారు. అక్కడ విద్యార్థులతో కలిసి ఆయన మాట్లాడారు. పలు సమస్యలను ఉపాధ్యాయులు, విద్యార్థులతో అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల ఆవరణమంతా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ఆ లక్ష్యసాధన దిశగా ముందుకు వెళితే అనుకున్నది సాధించవచ్చు నన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెట్టు కుని తమ పిల్లలు బాగా చద వాలని పాఠశాలలకు పంపు తుంటారని విద్యార్థులు తమ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే విధంగా బాగా చదివి మంచి మార్కులు సాధించాలన్నారు. ప్రతి విద్యార్థి మంచి పుస్తకాలను చదివి విజ్ఞానాన్ని పెంచుకోవాలన్నారు. ఎవరిపై ఆధారపడకుండా వాళ్ల కాళ్ల పైన నిలబడే విధంగా లక్ష్యంతో ముం దుకెళ్లాలని విద్యార్థులకు సూచించారు. జిల్లాలో మొదటిసారి బాలికల పాఠశాలకు రావడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. చిన్న చిన్న సమస్యల ను తమ దృష్టికి తీసుకోవడం జరిగిందని వాటిని పరిష్కరిస్తామన్నారు. మాజీ ఐజీ ఇక్బాల్, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేయాలి

- ఏపియుడబ్ల్యుజె రాష్ట్ర అధ్యక్షులుగా ఎంపికైన ఐవి.సుబ్బారావు కు అభినందనలు తెలిపిన జిల్లా నాయకులు




మాట్లాడుతున్న ఏపియుడబ్ల్యుజె గౌరవ అధ్యక్షులు వెంకట సుబ్బయ్య.

**కర్నూల్ ,మేజర్ న్యూస్ :** జిల్లాలో ఏపీయుడబ్ల్యుజె ఆ ధ్వర్యంలో జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చే యాలని ఆపదలో ఉన్న జర్నలిస్టులను ఆదుకొను టకు తనవంతుగా 20 వేలు అందిస్తానని జిల్లా జర్నలిస్టు సంఘం గౌరవ అధ్యక్షులు సూర్య దిన పత్రిక వెంకటసుబ్బయ్య అన్నారు. బుధవారం కర్నూలలో ఎస్‌టియు భవనంలో జిల్లా అధ్యక్షులు రాజు గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు ఐవి.సుబ్బా రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టుల అభివృద్ధికి యాజమాన్యాలు. సహకరించాలని ప్రమాదాలలో మృతి చెందిన జర్నలిస్టులకు ఆర్థిక సహాయం అందించడానికి అందరూ కృషి చేయాలన్నారు. అలాగే జర్నలిస్టుల కు అక్రిడేషన్, ఇంటి స్థలాలు, ఇళ్ళు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. అలాగే ఎమ్మిగనూరుకు చెందిన జితేంద్ర 10 వేల రూపాయలు తన వంతుగా ఆర్థి క సహాయం ప్రకటించారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులను జిల్లా జర్నలిస్టు సంఘం నాయకులు శాలువా కప్పి పూలమాలతో సన్మానం చేశారు. అంతకుముందు ఇటీవల మృతి చెందిన ఏబీఎన్ ఫో టోగ్రాఫర్ చిన్నా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జిల్లా కార్యదర్శి శ్రీనివాస గౌడ్, ఐజెయు నాయకులు కొండ ప్ప, నాగరాజు, జిల్లా నాయకులు హరికిషన్,మధు గౌడ్,అంజి, సుంకన్న, చంద్రమోహా న్,శ్రీధర్,సాలురంగడు, శ్రీనివా సులు, జయ రాజ్, న్వరరావ్, భాష పాల్గొన్నారు.

# త్రాగునీరు, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించండి

- తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి సంపద సృష్టిపై అవగాహన కల్పించండి



మాట్లాడుతున్న నంద్యాల కలెక్టర్

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** జిల్లాలో త్రాగునీరు, పారిశుద్ధ్యంపై దృష్టి సారించి స్వచ్ఛత పాటించాలని నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో త్రాగునీరు, పారిశుద్ధ్యం, స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర, స్వచ్ఛ గ్రీన్ లీఫ్ రేటింగ్ అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ త్రాగునీరు, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి సంపద సృష్టించే అంశాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని అన్నారు. ఇంటింటి నుంచి సేకరించిన తడి చెత్త, పొడి చెత్త వేరు చేయడంతో పాటు తడి చెత్తతో వర్మీ కంపోస్ట్, పొడి చెత్తతో పేపర్, ప్లాస్టిక్ రీసైక్లింగ్ చేసే సంపద తయారీ కేంద్రాలపై అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో సమగ్ర రక్షిత మంచినీటి పథకాలలో నిర్వహణ లోపం లేకుండా క్లోరినేషన్ చేసిన నీటిని సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పైపు లైన్‌ల మరమ్మత్తులు, ఇతర రిపేర్లు ఏమైనా ఉంటే 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి వినియోగించుకోవాలని అన్నారు. ప్రతి మం డలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి కిచెన్ గార్డ్ ప్రమోట్ చేసేందుకు గుర్తించాలని అన్నారు. అగ్రికల్చర్, హార్టికల్చర్, ఏపిసిఎన్‌ఎఫ్‌ల భాగ స్వామ్యంతో కిచెన్ గార్డ్ ల పెంపకం ముమ్మరంగా చేపట్టాలని అన్నారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ నెల 15 మూడవ శనివారం ప్రతి కార్యాలయం, ప్రభుత్వ సంస్థలు, ప్రభుత్వ స్థలాల్లో స్వచ్ఛత కార్యక్రమాలను ము మ్మరంగా చేపట్టాలని కలెక్టర్ ఆదేశిం చారు. స్వచ్ఛ గ్రీన్ లీఫ్ రేటింగ్‌కు సంబంధించి పర్యాట క ప్రదేశాలు, హోటల్స్ అసోసియేషన్‌లతో సమావేశాలు నిర్వ హించి డాక్యుమెంట్లు తయారు చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## మార్చి 2 నుంచి రంజాన్ పండుగ వరకు గంట అనుమతి



రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** రంజాన్ పవిత్ర మాసంలో వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేసే ముస్లిం ఉద్యోగులు సాయంత్రం పనివేళల ముగింపు కంటే ఒక గంట సమయం ముందుగానే బయటకు వెళ్లేందుకు అనుమతులు మంజూరు చేస్త ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు రాష్ట్ర న్యాయమైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. అమరావతిలో ప్రభుత్వ నిర్ణయాన్ని వెల్లడిస్తూ గంట సమయం ముందస్తు అనుమతి విషయాన్ని బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యాయులు, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది, గ్రామవార్డు సచివాలయాలతో పాటు అన్ని ప్రభుత్వ శాఖల్లో విధులు నిర్వహించే ముస్లిం ఉద్యోగులు గంట సమయం ముందుగానే బయటకు వెళ్లేందుకు అనుమతించడం జరుగుతుందని తెలిపారు. మార్చి 2వ తేదీ నుంచి 30వ తేదీ వరకు ఇస్లాం మతాన్ని ఆచరించే అన్ని ప్రభుత్వ శాఖల ఉద్యోగులు వారి కార్యాలయాలు, పాఠశాలలను ఒక గంట సమయం ముందుగానే విడచడానికి అనుమతులను మంజూరు చేస్త ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఈసందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు మంత్రి ఫరూక్ పేర్కొన్నారు.

## రాఘవేంద్రుని సన్నిధిలో జిల్లా ఎస్పీ



**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామిని దర్శించుకునేందుకు కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ బుధవారం మంత్రాలయం వచ్చారు. వీరు ముందుగా గ్రామ దేవత మంచాలమ్మ, శ్రీ రాఘవేంద్ర స్వామి మూలబృందావనాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అంతకుముందు వీరికి మఠం అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహామూర్తి స్వామి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈయనతోపాటు ఎమ్మిగనూరు డిఎస్పీ ఉపేంద్రబాబు, మంత్రాలయం ఎస్.ఐ శివాంజల్, ఎస్పీ ఎస్ఐ వేణు గోపాల్ రాజ్, తదితరులు పాల్గొన్నారు.

## మా కుటుంబ సభ్యులు మరణించారు బతికున్నవారిమి వడ్డీలు చెల్లించలేకున్నాం

**:- కేశవరెడ్డి స్కూల్ బాధితుల ఆవేదన**



బాధితుల సమస్యలను తెలుసుకుంటున్న దృశ్యం

**కర్నూలు నగరం,మేజర్ న్యూస్ :** పట్టణ పౌర సంక్షేమ సంఘం పిల్లల చదువుల కోసం కేశవరెడ్డి స్కూల్ యాజమాన్యం దగ్గర ఒక్కొక్కరు రూ.లక్షల్లో డిపాజిట్లు చేసి ఏళ్లు గడుస్తున్నా మా కష్టాల గురించి కేశవరెడ్డితో పాటు ఏ అధికారి పట్టించుకోవడం లేదని ఉమ్మడి జిల్లాకు చెందిన కేశవరెడ్డి బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం కొంతమంది బాధితులు మాట్లాడుతూ మా ఆర్థిక ఇబ్బందులతో అనారోగ్యంతో కొందరు మరణించారని,బ్రతికున్నోళ్లము వడ్డీలు చెల్లించలేక పస్తులుండే పరిస్థితి ఏర్పడిందని కేశవరెడ్డి స్కూల్ నిర్వాహకుల ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. డోన్‌కు చెందిన రామ సుబ్బారెడ్డి మాట్లాడుతూ అప్పుల బాధ భరించలేక ఆవేదనతో మా కుటుంబంలో ఒకరు మరణించారని నేను బ్రతికుండగానైనా మా డబ్బులు మాకు ఇవ్వాలని కోరారు. విషయం తెలుసుకున్న పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు ఇరిగినేని పుల్లారెడ్డి కేశవరెడ్డి బాధితులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మీకు న్యాయం జరిగేంతవరకు మీ వెంట మేముంటామని బాధితులకు ధైర్యాన్ని నింపాడు. ఈ కార్యక్రమంలో పిపిఎస్ఎస్ కార్యకర్తలు మహమ్మద్ యూనూస్,షేక్ అన్వర్ భాష తదితరులు పాల్గొన్నారు.